నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
గురువారం సెప్టెంబర్ 12,2024 www.navatelangana.com

అంబేద్కర్ గ్రంథాలయంలో పిచ్చి మొక్కలను తొలగించరూ..?



నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని నోముల గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గ్రంథాలయంలో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగాయి. గ్రామ దళిత కాలనీలో ఉన్న ఈ గ్రంథాలయం పరిశుభ్రతను ఎవరు పట్టించుకోకపోవడంతో పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. గ్రంథాలయంలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

నిమజ్జనానికి ప్రాజెక్టులను పరిశీలించిన అధికారులు


నవతెలంగాణ-కొండమల్లేపల్లి



వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం మండల అధికారులు ఎస్సై రామ్మూర్తి, ఎంపీడీవో రాంరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ప్రశాంత్ బుధవారం మండల పరిధిలోని పెండ్లిపా పాకల ప్రాజెక్టును ,పీఏ పల్లి మండల పరిధిలోని అజ్మాపురం గ్రామం వద్ద ఉన్న పుష్కర ఘాట్ నిమజ్జనం స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాధుల విగ్రహాలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఊరేగింపు చేసి అధికారులు చూపినటుప్రాంతంలోనే నిమజ్జనానికి తరలించాలని అన్నారు. నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.

అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు

- ఉత్తర్వులు జారీ చేసిన అదనపు కలెక్టర్ శ్రీనివాస్
- నవతెలంగాణ వరుస కథనాలతో అధికారుల స్పందన
- ఫలించిన జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ పోరాటం
- హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజలు, జర్నలిస్టులు



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

చట్టం ముందు అందరూ సమానులే.. తప్పు చేస్తే ఎంతటి పెద్దవారినైనా శిక్షించాల్సిందే. కానీ చాలాసార్లు ఇది జరిగే అవకాశం లేదు. కానీ నల్లగొండ జిల్లా అధికార యంత్రాంగా మాత్రం ఇది చేసి చూపించింది. నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎనిమిది మంది జర్నలిస్టులు జీవో నెంబర్ 59 లోని లొసుగులను ఆసరా చేసుకొని ఇరిగేషన్ శాఖకు చెందిన కోట్ల విలువ చేసే భూమిని గతేడాది అక్రమంగా చేసుకున్న రిజిస్ట్రేషన్ లను రద్దుచేసి పారేశారు. వివరాల్లోకి వెళితే నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎనిమిది మంది జర్నలిస్టులు తప్పుడు ధృవీకరణ పత్రాలను సృష్టించి వారికున్న బలంతో.. రాజకీయ నాయకులతో ఒత్తిడి తీసుకువచ్చి అధికారులను తప్పుదోవ పట్టించి కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని దోచుకున్నారు. జీవోనెంబర్ 59 ప్రకారం జర్నలిస్టులు నకిలీ పత్రాలను సృష్టించి గతేడాది జూలై 28న నలగొండ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఇరిగేషన్ ల్యాండ్ ను రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. దీనిపై జిల్లాలోని జర్నలిస్టు సంఘాలు ఒక్కతాటిపైకి వచ్చి అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసి నల్లగొండ జిల్లా జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీని ఏర్పర్చి ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. కాగా అక్రమ రిజిస్ట్రేషన్ల విషయాన్ని మొట్టమొదటిసారిగా నవతెలంగాణ పత్రికలో గతేడాది అక్టోబర్ 13 తేదీన దోచుకున్నోనికి దోచుకున్నంత కథనాన్ని ప్రచురితం చేసింది. ఆ తర్వాత నల్లగొండ జిల్లా జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు నల్లగొండ పట్టణం బస్టాండ్ నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి అప్పటి కలెక్టర్ ఆర్వి. కర్ణన్ ను కలిసి అక్రమ పట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తదనంతరం నల్లగొండ జిల్లా జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో వరుసగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. నల్లగొండ జిల్లా జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ కి మద్దతుగా, అక్రమ రిజిస్ట్రేషన్ లను రద్దు చేయాలని కోరుతూ నవతెలంగాణ పత్రికలో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. విలేకరుల ముసుగులో ప్రభుత్వ భూమి క్రమబద్ధీకరణకై చర్యలు, రద్దు చేయాల్సిందే చర్యలు తీసుకోవాల్సిందే, స్థలాలు కాపాడుకునేందుకు యత్నాలు.. ఇప్పటికే ప్రభుత్వ పెద్దలను కలిసిన అక్రమ పట్టాదారులు, భూ ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి, జిల్లా ప్రధాన అధికారి ఆదేశాలు అమలయ్యేనా, భూ కుంభకోణం పై కొనసాగుతున్న విచారణ, వంటి వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ కథనాలు అప్పట్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగానే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. నవతెలంగాణ పత్రికలో వచ్చిన కథనాలతో నల్లగొండ జిల్లా హౌసింగ్ సొసైటీ సభ్యులు అక్రమ పట్టాల రద్దుకోసం పోరును మరింత ఉధృతం చేశారు. దీంతో అప్పటి కలెక్టర్ ఆర్వి కర్ణన్ స్పందించి అదనపు కలెక్టర్ శ్రీనివాసును విచారణ అధికారిగా నియమించారు. జరిగిన అక్రమా లపై పూర్తిస్థాయిలో విచారణ జరిపిన అదనపు కలెక్టర్ జర్నలిస్టులు అక్రమంగా ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, వీటిని రద్దు చేయాలని సీసీఎల్ఏకు నివేదిక ఇచ్చారు. ఈ మేరకు సీసీఎల్ఏ ఈ రిజిస్ట్రేషన్ లను రద్దు చేసేందుకు నిర్ణయించింది. సీసీఎస్ఏ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ శ్రీనివాస్ 8 మంది జర్నలిస్టులు చేసుకున్న 2232 గజాల భూమి రిజిస్ట్రే షన్ లను రద్దు చేస్తూ గత నెల 14న ఉత్తర్వులు (E1/6257/2023-2) జారీ చేశారు. కానీ అనివార్య కారణాలవల్ల ఈ ఉత్తర్వులను అధికారులు బహిర్గతం చేయలేదు. అధికారుల అలసత్వం పై జర్నలిస్టు సంఘాలు గత రెండు రోజుల నుంచి ఆందోళన జరుపుతున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం బుధవారం ఉత్తర్వుల కాపీని బహిర్గతం చేసింది. అక్రమ పట్టాలు రద్దు కావడంతో నల్లగొండ జిల్లా ప్రజలు, నల్లగొండ జిల్లా జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ నాయకులు మాట్లాడుతూ అక్రమాలకు పాల్పడ్డ విలేకరుల రిజిస్ట్రేషన్‌లను రద్దు సంతోషించే పరిణామమే. కానీ అక్రమాలకు అండగా నిలబడి ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై, అదేవిధంగా అక్రమంగా పట్టాలు చేయించుకున్న 8 మంది జర్నలిస్టులపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేసి ప్రజలకు చట్టాలపై మరింత గౌరవం పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. భూ ఆక్రమణలపై వరుస కథనాలు రాసి ప్రభుత్వ భూమిని కాపాడిన నవతెలంగాణ పత్రికకు నల్లగొండ జిల్లా ప్రజలు, నల్లగొండ జిల్లా జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

జిల్లా మంత్రి ప్రత్యేక చొరవ...

అక్రమ భూ రిజిస్ట్రేషన్ల పట్టాలను రద్దు చేసే విషయంలో రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నల్లగొండ జిల్లా జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో పలుమార్లు విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో స్పందించిన మంత్రి విషయంపై ప్రత్యేక చొరవ తీసుకొని అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు కావడంతో అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడ్డ వారిపై, అదేవిధంగా వారికి సహకరించిన అధికారులపై చట్టపరమైన, శాఖ పరమైన చర్యలు తీసుకునేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని నల్లగొండ జిల్లా జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ సభ్యులు మంత్రి కోమటిరెడ్డి ని కోరుతున్నారు.

పవర్ ప్లాంట్‌లో దొంగలు

- రూ.100కోట్లకు పైగా విలువైన సామగ్రి మాయం
- 2017 నుంచి వరుస దొంగతనాలు
- భద్రత, నిఘా ఉన్నా...జరుగుతున్న చోరీలు
- ఇప్పటి వరకు రెండు సార్లు దొంగల అరెస్టు
- చోరీలో కాంగ్రెస్ నాయకుడి ప్రధాన పాత్ర
- అసలు బడా దొంగలు దొరికేనా...?

నవతెలంగాణ-మిర్యాలగూడ



నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద రూ.30వేల కోట్లతో ఏర్పాటు చేస్తున్న యాదాద్రి థర్మల్ ప్లాంట్‌లో దొంగలు పడుతున్నారు. 2017 నుంచి వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 100 కోట్లకు విలువ చేసే విలువైన సామగ్రి చోరీకి గురైనట్టు సమాచారం. విలువైన అల్యూమినియం, జీఏ బండిల్స్, కాపర్ సామగ్రి చోరీకి గురైనా అధికారులు మాత్రం కేవలం రూ.10కోట్ల వరకే ఉంటుందని చెప్తున్నారు. అసలు ఈ దొంగతనాలకు ప్రధాన కారకులెవరో పసిగట్టడంలో పోలీసు, పవర్‌ప్లాంట్ ఉన్నతాధికారులు విఫలం చెందారనే ఆరోపణలున్నాయి. ప్లాంట్‌లో గట్టి బందోబస్తు, భారీ ప్రహరీ, సీసీ కెమెరాలు పకడ్బందీగా ఏర్పాటు చేసినప్పటికీ దొంగలు, లారీలు వచ్చిపోతుండడంతో పలు అనుమానాలకు తావిస్తున్నాయి.

వంద కోట్లకు పైనే సామగ్రి చోరీ

యాదాద్రి థర్మల్‌పవర్‌ప్లాంట్‌లో 2017 నుంచి ఇప్పటివరకు ' సంవత్సరాల పాటు నిత్యం దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి. ప్లాంట్ నిర్మాణంలో అవసరమైన బ్రాస్, జీఐ బండిల్స్, ఇతర అల్యూమినియం, కాపర్ వంటి విలువైన సామాగ్రి చోరీకి గురవుతుంది. పది, పదిహేను రోజులకొకసారి ఈ దొంగల ముఠా ప్లాంట్‌లోని విలువైన సామగ్రిని దొంగలించి నిర్మానుష్యమైన ప్రాంతాల్లో నిల్వ ఉంచి ఆపై లారీల్లో తరలిస్తూ మిర్యాలగూడ పట్టణంలోని పాత ఇనుప దుకాణాదారులకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు.ఈ చోరీల వెనుకాల అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కీలక పాత్ర పోషిస్తున్నట్టు సమాచారం. బుధవారం అరెస్ట్ అయిన వారిలో ఒక కాంగ్రెస్ నాయకుడు ఉండడంతో అతని తప్పించేందుకు కాంగ్రెస్ నాయకులు విశ్వ ప్రయత్నాలు చేసినట్టు సమాచారం.

సీసీ కెమెరాల నిఘా....పోలీసుల బందోబస్తు

యాదాద్రి పవర్‌ప్లాంట్‌కు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్లాంట్ చుట్టుపక్కల గట్టి భారీ ప్రహరీని ఏర్పాటు చేశారు. ఎత్తైన గోడలు నిర్మించి గుర్తు తెలియని వ్యక్తులు లోపలికి ప్రవేశించకుండా గట్టి ఏర్పాటు చేశారు. ప్లాంట్‌కు చుట్టూ 40 మంది సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, ప్రత్యేకంగా ఒక డీఎస్పీ, ఇద్దరు సీఐలు, ఇద్దరు ఎస్ఐలు, సివిల్ పోలీసులు పహారా కాస్తున్నారు.ప్రధానంగా ప్లాంట్ అన్ని ప్రాంతాల్లోనూ సీసీ కెమెరాల నిఘా ఉంది. అయినప్పటికీ దొంగలు ప్లాంట్‌లోకి వస్తూ సామగ్రిని చోరీ చేస్తున్నారు. ప్రధానంగా సెక్యూరిటీగార్డ్ లేని సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు పోలీసుల విచారణలో తేలింది.

ఇప్పటి వరకు19 మంది నిందితులు అరెస్ట్..

యాదాద్రి పవర్‌ప్లాంట్‌లో జరుగుతున్న వరుస దొంగతనాలపై బీహెచ్‌ఈఎల్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఆరు నెలల క్రితం 11 మందిని అదుపులోకి తీసుకోని కోర్టుకు రిమాండ్ చేశారు. బుధవారం మరో 8 మందిని అరెస్ట్ చేశారు. వీరితోపాటు రూ.26లక్షల నగదు, రెండు మహేంద్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో ప్రధాన నిందితుడిగా ఉన్న మేకల శ్రీనివాస్‌పై ఇప్పటికే మూడు కేసులు ఉండడంతో రౌడీషీట్ నమోదు చేసినట్లు ఎస్పీ శరత్‌చంద్రపవార్ ప్రకటించారు. అరెస్ట్ అయిన వారిలో మేకల శ్రీనివాస్‌తోపాటు మరో ఇద్దరు ఇనుప వ్యాపారులు, జానకి రాములు, బాలరాజులు ఉన్నారు. వీరితోపాటు దామరచర్ల మండలంలోని తాళ్లవీరప్పగూడెం గ్రామానికి చెందిన పెండెం భాస్కర్, చెన్నబోయిన నాగయ్య, సాత్ తండాకు చెందిన గుగులోతు రఘు, గుగులోతు రాముడు,దుబ్బతండాకు చెందిన కొర్ర శివలు ఉన్నారు.

లోతైన విచారణ చేస్తే...నిజాలు వెలుగులోకి

యాదాద్రి పవర్‌ప్లాంట్‌లో జరుగుతున్న వరుస దొంగతనాలపై బీహెచ్‌ఈఎల్, ప్లాంట్ ఉన్నతాధికారులు లోతైన విచారణ చేపట్టితే నిజాలు వెలుగులోకి వస్తాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు. వరుస దొంగతనాలపై సమగ్ర విచారణ చేసి అసలైన నిందితులను పట్టుకోవాలని, ఈ దొంగతనాల వెనుక బడా నాయకులు ఉన్నారని వారిని వదిలిపెట్టవద్దని కోరుతున్నారు. కాగా దొంగతనాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల పాత్ర ఉన్నట్లు, వారిని వదిలేసి చిన్న చితక వారిని పట్టుకొని బడా నాయకులను వదిలేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

డిండి ఎత్తిపోతల పథకం

డీపీఆర్‌ను ఆమోదించే వరకు పోరాటం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం



నవతెలంగాణ-చండూరు

మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను ఆమోదించేవరకు మా పోరాటం ఆగదు అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. బుధవారం చండూరు మండల పరిధిలో ని బోడంగిపర్తి గ్రామంలో డిండిఎత్తిపోతల పథకం డిపిఆర్ ను ఆమోదించాలని సంతకాల సేకరణకార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,2016లో జీవో ఎంఎస్ నెంబర్ 107 ద్వారా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి రోజుకు అర టీఎంసీ చొప్పున 60 రోజులలో, 30 టీఎంసీల నీరు జిల్లాలోని సింగరాజుపల్లి, గొట్టిముక్కుల చింతపల్లి లక్ష్మణాపురం, శివన్న గూడెం, రిజర్వాయర్లు నింపాలని నిర్ణయించిందన్నారు. రిజర్వాయర్లకు సంబంధించిన పనులు కొంతమేరకు జరిగినా కీలకమైన డీపీఆర్ ను ఆమోదించకపోవడం అట్లాగే సుమారు 27 కిలోమీటర్ల కాలువని తవ్వే పనులకు సంబంధించిన పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాయకలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి డీపీఆర్ ఆమోదింపజేయాలని, అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, బోడంగిపర్తి గ్రామశాఖకార్యదర్శి గౌసియా బేగం, ఎస్. కే జానీపాషా, లతీఫ్, కే. స్వామి, ఖాసీసిముని, యాదయ్య, లింగయ్య ,తదితరులు పాల్గొన్నారు.

తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తుకు బాటలు

- డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్



నవతెలంగాణ-మిర్యాలగూడ

తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తుకు ఉపాధ్యాయులు బాటలు వేస్తారని జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ అభిప్రాయపడ్డారు. టీచర్స్ మార్గదర్శనం మేరకు విద్యార్థులు నవ సమాజ నిర్మాతలుగా ఎదగాలని అభిలషించించారు. ఉపాధ్యాయ దినోత్సవం- సెప్టెంబర్ 5 సందర్భంగా నల్లగొండ జిల్లా ప్రఖ్యాత స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్,సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్ వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన చిన్నారులను ఘనంగా సత్కరించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో నిలదొక్కుకొని నిల్చోవాలంటే విద్యార్థుల్లో ప్రేరణ అత్యవసరమన్నారు. వ్యాసరచన పోటీల్లో లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ కు చెందిన 8వ తరగతి విద్యార్థిని అబీన ముస్కాన్ ప్రథమ స్థానంలో, ఆదిత్య హై స్కూల్ కు చెందిన 7వ తరగతి విద్యార్థిని జె.భవ్య ద్వితీయ స్థానంలో, అభ్యాస్ టెక్నో స్కూల్ కు చెందిన 10వ తరగతి విద్యార్థిని ఎల్.అక్షత తృతీయ స్థానంలో నిలిచారు. వీరితో పాటు కైరలి స్కూల్ కు చెందిన ఏడో తరగతి విద్యార్థి ఎ.అలెక్ తేజ్ కన్సోలెషన్ బహుమతికి ఎంపికయ్యారు. అనంతరం ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ చేతుల మీదుగా జ్ఞాపికలు, పతకాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ పోగుల సందీప్, నాగరాజు, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

అండర్ 14, 17 విభాగంలో పోటీలు



నవతెలంగాణ- చిట్యాల

పట్టణకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి హెచ్‌ఎఫ్ పోటీలు అండర్ 14,17 విభాగాల్లో బాలబాలికలకు కబడ్డీ వాలీబాల్ పోటీలు నిర్వహించారు. మండల విద్యాధికారి కూకుంట్ల నరసింహ పోటీలను ప్రారంభించారు. అండర్ 14 విభాగం లో చిట్యాల విద్యార్థులు ఛాంపియన్ షిప్ సాధించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి,ఎస్ జి ఎఫ్ సెక్రటరీ బ్రహ్మయ్య, పీడీలు జానకి, శ్రీదేవి, గఫార్ వెంకటరమణలు, ఉపాధ్యాయులు మాధవి, సిహెచ్ శ్రీనివాస్ ,కోనం శ్రీనివాస్, శైలజ, కవిత ,మంజుల తదితరులు పాల్గొన్నారు.



స్పీడ్ బ్రేకర్లు వేయించిన ఎస్సై

నవతెలంగాణ -కొండమల్లేపల్లి

పట్టణంలో హైవే రహదారిపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు కోసం ఎస్సై రామ్మూర్తి బుధవారం స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయించారు. పట్టణంలోని సాగర్ హైవే రోడ్డుపై చిన్న అడిశర్లపల్లి, పెండ్లిపాకల క్రాస్ రోడ్ వద్ద, రంగీలా దాబా ల వద్ద మూడు చోట్ల రహదారిపై స్పీడు కంట్రోల్ బేకర్లను దగ్గరుండి ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా వాహనదారులు ప్రజలు ఎస్సై చేపడుతున్న కృషికి పలువురు అభినందనలు తెలిపారు.

అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన సీడీపీఓ

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని నీమానాయక్ తండా గ్రామంలో బుధవారం అనుముల ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి ఉదయశ్రీ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. అంగన్వాడీ చిన్నారుల్లో పోషకాహార లోపాలు తలెత్తకుండా ఉండేందుకు పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పిల్లలలో చిన్న వయసు నుంచే సరైన ఎదుగుదల ఉండేలా ప్రత్యేక చొరవ చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ సువర్ణ, సూపర్ వైజర్ గౌసియా బేగం, టీచర్ వాణి, ఆయా, గర్భిణీలు, బాలింతలు, పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

నవతెలంగాణ- చింతపల్లి



సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు గొప్ప వరమని మాజీ జెడ్పీటీసీ, కాంగ్రెస్ జిల్లా నాయకులు జటావత్ హరినాయక్ అన్నారు. బుధవారం మండలంలోని ప్రశాంత్ పురితండా గ్రామ పంచాయతీకి చెందిన ఇస్లావత్ మంజుల కు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రవి శ్రీను, కిషన్, రూప్ సింగ్, శ్రీను, నర్సింహా, మల్లేష్, భాస్కర్, సంతోష్, జగ్గయ్య, పూర్య విజయ్, బాలాజీ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీడీఓ

నవతెలంగాణ -పెద్దవూర



మండలంలోని పోతు నూరు గ్రామంలో బుధవారం పలు అభివృద్ధి పనులను ఎంపీడీఓ ఉమా దేవి పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె గ్రామంలో నిర్మించిన వైకుంఠధామాన్ని, అవెన్యూ ప్లాంటేషన్, పల్లె ప్రకృతి వనాలు, వర్మీ కంపోస్ట్ షెడ్‌లను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా మురుగు కాలువల్లో, వాటర్ ట్యాంక్ లో బ్లీచింగ్ చల్లాలని తెలిపారు. .ఈ కార్యక్రమంలో వెంకట్రామ్ నాయక్, ఏపీఓ వెంకటేశ్వర్లు, కార్యదర్శి లక్ష్మి రామ్మూర్తి, మెహజాబి, లావణ్య అంజుమ్, ధర్మారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్లయ్య, మదనజీ పాల్గొన్నారు.

వెల్ఫేర్ బోర్డు స్కీంలను ..

ఇన్స్యూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పొద్దు

- బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.లక్ష్మీనారాయణ



నవతెలంగాణ-క్లాక్‌టవర్

ప్రభుత్వం ఆలోచన విరమించుకోకపోతే పోరాటం తప్పదు.భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీంలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పొద్దని బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో ఆ ఫెడరేషన్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం బైరం దయానంద అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డును నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలవుతున్న ప్రమాద బీమా,సహజ మరణం,శాశ్వత పాక్షిక అంగవైకల్యం తదితర సంక్షేమ పథకాలను బీమా కంపెనీలకు అప్పజెప్పాలని ఆలోచన చేస్తుందన్నారు.. వెల్ఫేర్ బోర్డులో 5,500 కోట్ల రూపాయలు నిధులు ఉన్నాయని, వాటిని కార్మికుల సంక్షేమాన్ని కాకుండా ఇష్టం వచ్చినట్లుగా దుబారా ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. చట్టం ప్రకారం వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీ అనుమతి లేకుండా బోర్డు నిధులు ఖర్చు చేయరాదని నిబంధన ఉన్న పాటించడం లేదని అన్నారు. వెల్ఫేర్ బోర్డు స్కీములను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పవద్దని భవన నిర్మాణ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో దశల వారి పోరాట కార్యాచరణ చేస్తున్నామని ఇందులో భాగంగా సెప్టెంబర్ 12 నుండి 15 వరకు సంతకాల సేకరణ,16న కలెక్టరేట్ ధర్నా,19,20,21 తేదీల్లో అడ్డా పని ప్రదేశాల్లో సమావేశాలు, 23న చలో హైదరాబాద్ నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో నిర్మాణరంగా కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా నాయకులు అద్దంకి నరసింహ,పి సత్యనారాయణ, సిఐటియు జిల్లా నాయకులు జిట్ట నగేష్, ఎస్ కె బషీర్,యూనియన్ జిల్లా నాయకులు బొల్లెద్దు సైదులు, జ్యోతి, బి వెంకటయ్య,జి వెంకన్న, సిహెచ్ సురేష్,ఎం రామకృష్ణ, హుస్సేన్, రోశయ్య, ధనమ్మ,పి అంజయ్య,శంకర్, గురువయ్య వెంకటరెడ్డి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు రూ.4 వేల పింఛన్ ఇవ్వాలి

నవతెలంగాణ-చిట్యాల

వృద్ధులకు నాలుగు వేల పింఛన్ ఇవ్వాలని సీనియర్ సిటిజన్ల సంఘం జిల్లా నాయకులు పామనగుల్ల అచ్చాలు డిమాండ్ చేశారు. సీనియర్ సిటిజన్ల సమావేశం చిట్యాల మున్సిపల్ కేంద్రంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సీనియర్ సిటిజన్ లకు ఇస్తున్న 2000 పెన్షన్‌ని నాలుగు వేలకు పెంచుతామని ఎన్నికలలో హామీ ఇచ్చి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతున్న హామీ అమలు కావట్లేదన్నారు. వెంటనే అమలు చేసి వృద్ధులను ఆదుకోవాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల నాయకులు నాతి ముత్తిలింగం ,జెల్లా సత్తయ్య, సాయి రెడ్డి ప్రతాపరెడ్డి,ఆనందం వెంకటేశం,ఇస్తారి,జిట్ట చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుని చిత్రపటానికి నివాళి

నవతెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ పట్టణానికి చెందిన యనమల లింగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం దశదినకర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి సతీష్, చెనగొని రాజశేఖర్, ప్రమోద్, దైద సురేష్, నల్లగొండ మహేష్ ,వంటేపాక నక్షత్, నర్సింగ్ మహేష్, యన్నమల్ల సాయి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ వంటేపాక యాదగిరి ఉన్నారు.

గొంతుకోసి వ్యక్తి దారుణ హత్య

నవతెలంగాణ-నాగారం



ఓ వ్యక్తిని గొంతుకోసి దారుణంగా హత్యచేసిన ఘటన నాగారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామ శివారులో సూర్యాపేట-జనగాం జాతీయ రహదారి 365పై ఎస్సారెస్పీ కాల్వపక్కన మంగళవారం రాత్రి చోటు చేసుకుని బుధవారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు పోలీసుల తెలిపిన వివరాలు ప్రకారం.. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీకి చెందిన వనగండ్ల కిరణ్‌కుమార్(32) కార్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతన్ని గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి గొంతుకోసి కాలువ పక్కన పడేశారు. స్థానికులు గమనించి పోలీసు సమాచారం ఇవ్వడంతో అక్కడ చేరుకున్న సూర్యాపేట డీఎస్పీ రవికుమార్, నాగారం సర్కిల్ సీఐ రఘువీర్ రెడ్డి, ఎస్ఐ ఐలయ్య చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. క్లూస్ టీమ్, డాగ్స్ బృందాలతో ఆధారాలు సేకరించి నిందితులను పట్టుకుంటామని తెలిపారు.

నేడు శాంతి కమిటీ సమావేశం

నవతెలంగాణ-మునగాల



నేడు మునగాల పోలీసుల ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలను దృష్టిలో వుంచుకొని శాంతి కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం ఏర్పాటు చేసే ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల ప్రజలు హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమానికి మండల తహశీల్దార్, ఎంపీడీవో, మునగాల సర్కిల్ సిఐ అన్ని డిపార్ట్మెంట్ లకు సంబం ధించిన అధికారుల హాజరౌతారని చెప్పారు. కావున మండలంలోని అన్ని గ్రామాల నుండి ప్రతి విగ్రహ కమిటీ నుంచి ఇద్దరు చొప్పున ఇట్టి హాజరై విజయవంతం చే యాలని కోరారు.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు గుండు అబ్బయ్య మృతి పార్టీకి తీరనిలోటు

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్



సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు గుండు అబ్బయ్య మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని గట్టికల్ గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధులు, సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు గుండు అబ్బయ్య(85) గుండెపోటుతో మృతి చెందారు. ఈ సందర్భంగా ఆపార్టీ గట్టికల్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో అంతిమయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహానికి ఎర్రజెండా కప్పి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సంతాప సభలో వారు మాట్లాడుతూ అనేక పోరాటాలకు త్యాగాలకు నిలయమైన గట్టికల్ గ్రామంలో నిరుపేద కల్లు గీత కార్మిక కుటుంబంలో పుట్టిన గుండు అబ్బయ్య తన జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం పని చేశారని అన్నారు. చదువు, సంధ్య లేకున్నా పార్టీ నిర్ణయాలను, విధానాలను తూచా తప్పకుండా అమలు చేశారని అన్నారు. గట్టికల్ గ్రామంలో అనేక నిర్బంధాలు,ఆటంకాలు, శత్రువుల దాడులు వచ్చిన వాటిని తిప్పి కొట్టడంలో అబ్బయ్య ముందు ఉండేవాడని అన్నారు. శత్రువుల బారి నుండి కమ్యూనిస్టు పార్టీని,కార్యకర్తలను కాపాడడంలో అబ్బయ్య చూపిన తెగువ మరువలేనిది అన్నారు. గ్రామంలో భూస్వాములు చేస్తున్న ఆగడాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి దొరలకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలుచేశారన్నారు. తన జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన గొప్ప నాయకుడు గుండు అబ్బయ్య అన్నారు.తన కుటుంబాన్ని మొత్తంకమ్యూనిస్టు పార్టీలో ఉంచడంలో ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఎన్నో ప్రలోభాలకు గురై పార్టీలు మారుతున్న ఈ రోజుల్లో తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి కడదాక కమ్యూనిస్టు యోధుడిగా నిలబడి ఆ గ్రామ ప్రజల మన్ననలు చొరగొన్న మంచి వ్యక్తిత్వం కలిగిన మహా నాయకుడు గుండు అబ్బయ్య అన్నారు. ఈ అంతిమ యాత్రలో ప్రజానాట్యమండలి కళాకారులు ఆడిపాడారు. ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు గుండు లింగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సంతాప సభలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకటరెడ్డి,సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు, ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బత్తుల సుధాకర్, గ్రామ కార్యదర్శి రాచకొండ సైదులు, మాజీ ఎంపీటీసీ బొప్పాని కనకమ్మ కొల్లు వెంకన్న,గుండు రమేష్,మాజీ సర్పంచ్ మడ్డి వెంకన్న, పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు భయ్యా మల్లికార్జున యాదవ్, బైరు కంట్లం,భయ్యా లింగయ్య, ఉయ్యాల నగేష్,గంపల ఎల్లయ్య, బెల్లంకొండ చక్రయ్య, తొట్ల లింగయ్య పాల్గొన్నారు.

యూనివర్సిటీకి ఐలమ్మ పేరు...చరిత్రలో లిఖించదగ్గ విషయం

నవతెలంగాణ-తిరుమలగిరి



హైదరాబాద్ కోటిలోని మహిళా యూనివర్సిటీకి ఐలమ్మ పేరును నామకరణం చేయడం చరిత్రలో లిఖించబడే విషయమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదులోని మహిళా యూనివర్సిటీకి తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీర వనిత ఐలమ్మ పేరు పెట్టడం గర్వకారణమన్నారు. ఆమె పేరు పట్ల సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు . తెలంగాణలో ఉన్న బడుగు బలహీన వర్గాలను గౌరవించే విధంగా ఆ నిర్ణయం ఉందన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంలో కొంగు నడుముకు కట్టుకొని కొడవలి పట్టుకుని భూస్వాములకు ఎదురోడ్డి పోరాడిన వీరవనిత ఐలమ్మ అని కొనియాడారు. బీ.ఆర్.ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే దానికి జ్యోతి బాపూలే గా నామకరణం చేసిందని తెలిపారు. అదేవిధంగాచేనేత యూనివర్సిటీకి కూడా కొండ లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టడం గర్వకారణం అన్నారు.జయశంకర్ సార్ యూనివర్సిటీని కంటిన్యూ చేయడం వారి పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలవడానికి సీఎం రేవంత్ రెడ్డి కృషి మరో లేనిదని అన్నారు. ఎస్సారెస్పీ నీళ్ల కోసం పరితపించిన వ్యక్తి అని ఎస్సారెస్పీ కాలువకు బిఎస్.రెడ్డి నామకరణం చేసే విధంగా కృషి చేస్తానన్నారు. త్వరలోనే ఎస్సారెస్పీ కాలువలు విడుదల చేయడం జరుగుతుందన్నారు. తొందర్లోనే తిరుమలగిరి మండల కేంద్రానికి ఇండస్ట్రియల్ పార్క్, ఇంటిగ్రేటెడ్ స్కూల్, జూనియర్ కళాశాల నిర్మాణం వస్తాయన్నారు.కేతిరెడ్డి ఆనకట్టను సందర్శించామని లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ఆనకట్ట పూడకపోయిందని దీని గురించి ప్రభుత్వానికి అప్పులు చేసి మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే శుభ్రం చేయించి దీని ద్వారా రైతులకు సాగునీరు అందించే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు జిల్లా నాయకులు సుంకరి జనార్దన్, సంకేపల్లి కొండల్ రెడ్డి మూలా అశోక్ రెడ్డి, నాయకులు కందుకూరి లక్ష్మయ్య, ధరావత్ జుమ్మిలాల్,పేరాల వీరేష్, ఎండి హఫీజ్, తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాల ఆకస్మిక సందర్శన



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ఎమ్మెల్యే మందుల సామేలు ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో రికార్డులను పరిశీలించి పాఠశాలలో నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు మంచి బోధన జరగాలని జిల్లాస్థాయిలో మార్కులు రావడానికి కృషి చేయాలన్నారు. పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో పాములులోనికి వస్తున్నాయని ప్రధానోపాధ్యాయులు తెలపడంతో వెంటనే పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధరావత్ జుమ్మిలాల్, పేరాల వీరేష్, పాలకుర్తి రాజయ్య,పత్తేపురం సుధాకర్, గిలకత్తుల రాము గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం

నవతెలంగాణ-మునగాల



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం అన్నారు. బుధవారం రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మాధవరం సబ్ సెంట ర్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సిబ్బంది సమయపాలన పా టిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. సీజనల్ గురించి అవగాహన కల్పించి ప్రజలకు మెరుగైన సేవలు అందించా లన్నారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖపర మైన చర్యలు తీ సుకోబ డతాయని హెచ్చరించారు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమా న్ని పరిశీలించి అక్కడికి వచ్చిన గర్భిణీ స్త్రీలను బాలింతలను వై ద్య సేవల గురించి అడిగి తెలుసు కున్నారు.రికార్డులను పరిశీలించా రు.ఈ కార్యక్రమంలో సిసి రవి తే జ,ఆరోగ్య విస్తరణ అధికారి బాస్కర్ రాజు, హెల్త్ అసిస్టెంట్లు లింగం రామకృష్ణ,లింగయ్య ఏఎన్ ఎంలు శాంతమ్మ లలిత, ఆశ వ ర్కర్లు రమణ,లక్ష్మి, పాల్గొన్నారు.

వెల్ఫేర్ బోర్డు నిధులను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పొద్దు

- 18 న కలెక్టరేట్, 23న లేబర్ కమిషనర్ ఆఫీస్ ఎదుట ధర్నాలు
- బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రామ్మోహన్‌రావు

నవతెలంగాణ-సూర్యాపేట



నిర్మాణ రంగ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్ప జెప్పటాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 18న కలెక్టర్ కార్యాలయం ,23న లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షులు ఎస్, రామ్మోహన్‌అన్నారు. బుధవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న తీరు బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా కాకుండా ప్రభుత్వం బోర్డు ద్వారానే కార్మికులకు సంక్షేమ పథకాలను అందించాలని స్పష్టం చేశారు. వెల్ఫేర్ బోర్డులో ప్రస్తుతం ఇస్తున్న సంక్షేమ పథకాలను పెంచాలన్నారు. ప్రమాద బీమా10లక్షలు, సహజ మరణానికి 5లక్షలు ఇవ్వాలని, దహన సంస్కారాలకు, పెళ్ళికానుక, ప్రసూతి సహాయం లక్ష రూపాయలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం 18న జరిగే జిల్లా కలెక్టర్ కార్యాలయం ధర్నా 23న జరిగే చలో హైదరాబాద్ కమిషనర్ ధర్నా కరపత్రాలను విడుదల చేశారు. ఈ ధర్నాలను జిల్లా భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు రాధాకృష్ణ,భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, అనంతల మల్లయ్య,యల్క సోమయ్య గౌడ్,గుంజ తిరుమలేశు, సోమపంగు రేణుక,జెడ్ సుజాత,వల్లపు శ్రీనివాస్,ఒగ్గు సైదులు, జడ్డు బాల శౌరెడ్డి, లింగయ్య, వేముల రాములు, దస్తగిరి,గంట ఎంకన్న, నాగరాజు, ఉప్పలయ్య, వెంకటేశ్వర్లు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్స్ ఫెలోషిప్ మండల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-గరిడెపల్లి

పాస్టర్స్ ఫెలోషిప్ మండల నూతన కమిటీని బుధవారం మండల కేంద్రంలోని జీవముగల దేవుని సంఘము చర్చిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ మండల అధ్యక్షునిగా పాస్టర్ ఏ పౌల్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పాస్టర్ కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యక్షునిగా కోటేశ్వరరావు, కార్యదర్శిగా ప్రభుకిరణ్, జాయింట్ సెక్రటరీగా చిట్టిబాబు, కోశాధికారిగా పాస్టర్ లక్ష్మణ్ నాయక్, గౌరవ అధ్యక్షులుగా పాస్టర్ జాకబ్ రాజు, గౌరవ సలహాదారులుగా పి ఇమ్మానుయేల్, జకర్య, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా పాస్టర్ ఎం జేమ్స్, ఆర్ జేమ్స్ ఆనంద్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు పాస్టర్ పి దేవదానం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి డేవిడ్ రాజ్, గౌరవ సలహాదారులు సామ్యేల్ గుండు, జిల్లా సభల కన్వీనర్ పాల్ రాజ్, నియోజకవర్గం ప్రెసిడెంట్ టి



సుధాకర్, మండల పాస్టర్లు పాల్గొన్నారు.

దుబ్బాక సంజీవరెడ్డి త్యాగం మరువలేనిది

నవతెలంగాణ-నాగారం

బూటకపు ఎన్కౌంటర్లో అమరత్వం చెందిన దుబ్బాక సంజీవరెడ్డి త్యాగం మరువలేనిదని సీపీఐ(ఎంల్) న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మండరి డేవిడ్ కుమార్ అన్నారు. సంజీవరెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా పసునూరు గ్రామం స్టేజి దగ్గర స్థూపం జెండా ఆవిష్కరించి, సంజవ్ రెడ్డి చిత్ర పటానికి తన కుమారుడు దుబ్బాక కరుణాకర్ రెడ్డితో కలసి నివాళులు అర్పించి మాట్లాడారు. దుబ్బాక సంజీవరెడ్డి 26 సంవత్సరాల క్రితం అమరుడైనా.. నేటికీ అతని త్యాగాన్ని ప్రజలు మర్చిపోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య జిల్లా ఉపాధ్యక్షులు కునుకుట్ల సైదులు, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, పీడీఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, అరుణోదయ రాష్ట్ర కమిటీ సభ్యులు తడకమళ్ల సంజవ్, రాజ్ కుమార్, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

గుంత పూడ్చరూ...

నవతెలంగాణ-మోతే

ఇటీవల కురిసిన వర్షాలకు నామవరం రాఘవపురం గ్రామాల మధ్య నామవరం చాకలి వారి వీధి సమీపంలో రహదారి మార్గంలో భారీ గుంత పడినా ఎవరు కూర్చోడంలేదని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గజం లోతు గుంత పడి ప్రమాదఘటికలు మోగుతున్నా పట్టించుకోవటం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. ఈ మార్గం గుండా రాఘవపురం నుండి చివ్వెంల మండలం, పెన్‌పహాడ్, మునగాల మండలాలకు వెళ్లడానికి ఇది మార్గం . గుంతలమయంగా కావడంతో ఇటీవల నామవరం గ్రామానికి చెందిన వ్యక్తి గుంతలో పడ్డాడు. ఈ విషయంపై గ్రామకార్యదర్శికి తెలిపితే పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు. సమస్య పట్టించుకునే నాథుడు ఎవరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు .మండల స్పెషల్ అధికారి సీతారాములు వివరణ అడిగితే గ్రామ కార్యదర్శి చెప్తానని సమాధానం చెప్పాడు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-నూతనకల్

సీజనల్‌గా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిహెచ్‌సి డాక్టర్ చరణ్ ప్రజలకు సూచించారు బుధవారం మండల పరిధిలోని టిక్యా తండాలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో జ్వరాలు వచ్చినవారికి మందులను పంపిణీ చేశారు అనంతరం ఇంటింటి సర్వేలో జ్వర పరీక్షలు నిర్వహించి వారికి తగిన మందులతో పాటు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మనిషా,ఆనంద్ సీతారాంరెడ్డి ఝాన్సీ, వెంకన్న శాంతి ఆశా వర్కర్ల తదితరులు పాల్గొన్నారు.

విష జ్వరాల నుండి ప్రజలను రక్షించండి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శీను

నవతెలంగాణ-మఠంపల్లి



అంటూ వ్యాధులు, విషజ్వరాల నుండి ప్రజలను రక్షించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శీను ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిశ్రమలలో వచ్చే డస్టు వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, అంటు వ్యాధులు వస్తున్నాయని పేర్కొన్నారు. ఇటీవల కురిసిన వర్షాల మూలంగా ప్రజలు టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దోమల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్ రన్ మియా, భూక్య సైదా నాయక్, మామిడి అంజయ్య, శాంతి కుమారి, జి లింగమ్మ లాల సాహెబ్, ఏ వెంకటేశ్వర్లు, ఎండి మొహమ్మద్దీ, దేవదానం, మైసయ్య, గురువారెడ్డి, నాగలక్ష్మి, నాగయ్య పాల్గొన్నారు.

పోరాటాల ద్వారానే కార్మిక సమస్యలు పరిష్కారం

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-కోదాడరూరల్



ప్రజా పోరాటాల ద్వారానే రాష్ట్రంలో ఉన్న వివిధ రంగాల కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో పోరస్ కంపెనీ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చి కార్మికులను వీధిల పాలు చేసిందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు దారా దత్తం చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వివిధ రంగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయించుకుంటుందని వారన్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప వారు ఏ జెండా మారటం లేదని, రాబోవు రోజుల్లో పని గంటలు పెంచాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచనలను విరమించుకోవాలని వారన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే ఐక్య ఉద్యమాలు చేయాలని,అనునిత్యం పోరాటాలు చేసే కార్మికులకు సీఐటీయూ జెండా అండగా ఉంటుందని వారన్నారు. అనంతరం పోరస్ కంపెనీ కార్మికులు సీఐటీయూ జిల్లా కమిటీ ఉద్యమ నిధి కింద రూ.70 వేలను జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లుకి అందజేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు, కోశాధికారి కోటగిరి వెంకటనారాయణ, ఉపాధ్యక్షులు ఎస్ రాధాకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కే శ్రీనివాస్, కే సురేష్, ఉపాధ్యక్షులు ఎస్ రమేష్, హేమ సుందర్, రఘు, నాగభూషణం పుప్పాల కృష్ణమూర్తి, సోమయ్య ,తదితరులు పాల్గొన్నారు.

వరద భాధిత కుటుంబాలకు బియ్యం పంపిణీ

నవతెలంగాణ-కోదాడరూరల్



మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో నీట మునిగిన వరద భాధిత కుటుంబాలకు 200 మందికి ఇంటికి 25 కేజీల చొప్పున మాజీ సర్పంచ్ శెట్టి సురేష్ నాయుడు మిత్ర మండలి ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శెట్టి సురేష్ నాయుడు మాట్లాడుతూ వరదల కారణంగా కూచిపూడి గ్రామంలోని 200 పైగా కుటుంబాలకు ఇంటికి 25 కేజీల చొప్పున బియ్యం పంపిణీ చేశామని నా మాటకు గౌరవమిచ్చి మా గ్రామ వరద భాధిత కుటుంబాలకు సహకరించి ధాతృత్వంతో ముందుకు వచ్చి ఆదుకున్న నా మిత్రులకు శ్రేయోభిలాషులకు నా తరపున భాధిత కుటుంబాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. దాతృత్వం కలిగిన దయా హృదయులు స్పందించి మా గ్రామానికి అండగా నిలవాలని, ఆపన్న హస్తం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శెట్టి చంద్రయ్య, శెట్టి వెంకట నారా యణ, శెట్టి రమేష్, ముత్యం సతీష్, శెట్టి వెంకట్, పెరుమాళ్ళ మట్టయ్య, దుద్దెల నాగేంద్ర బాబు, షేక్ ఖరీం, ఆకుల గోపి, మిర్యాల భువన, మాదాసు దేవయ్య, అన్నెపంగు శంసున్, చైతన్య సాయి, దినేష్, సతీష్ రామారావు, వంశీ, అఖిల్, పాల్గొన్నారు.

గొర్రెలు, మేకల పెంపకందారులు జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

వర్షాకాలంలో గొర్రెలు మేకల పెంపకందారులు జాగ్రత్తలు వహించాలని, ఈ సీజన్‌లో హిమాంకా కాంటర్టస్ అనే ప్రాణాంతక వ్యాధి సోకి మందలకు మందులు చనిపోయే ప్రమాదం ఉందని పశు వైద్యాధికారి డాక్టర్ పెంటయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నడిగూడెం మండలం మండలం కాగితపు రామ చంద్రాపురం గ్రామానికి చెందిన ఒక మేకల పెంపకం దారుడు గత వారం నుండి తన మేకపిల్లలు మృత్యువాత పడుతుండడంతో నడిగూడెం పశువైద్యాధికారి సలహామేరకు చనిపోయిన మేకపిల్లను పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలకు తీసుకురాగా అసిస్టెంట్ డైరెక్టర్ శవపరీక్ష నిర్వహించి మేకలు ప్రాణాంతకమైన హిమాంకస్ అనే అంతర పరాన్నజీవులు, బాక్టీరియా వలన ఉమ్మడి ఇన్ఫెక్షన్‌తో మరణించినట్టు నిర్ధారించి జీవాలపోషకులకు మునుముందు తమ జీవాలు ఈ వ్యాధిభారిన పడకుండా సూచనలు చేశారు. ఈ వ్యాధిసోకిన జీవాలు మేసిన ప్రాంతాల్లో తమ జీవాలను మేపరాదు. అలా అక్కడే మరలా జీవాల్ని మేపినట్లైతే జబ్బుసోకిన గొర్రెలు మేకలు పెట్టే పేడ ద్వారా తిరిగి అక్కడ కొత్తగా మేతకు వచ్చిన జీవాల కడుపులోకి వెళ్లి అవికూడా జబ్బుపడి మరణిస్తాయి. జబ్బు సోకిన వాటిని ఇంటివద్దనే ఉంచి పశువైద్యాధికారిని సంప్రదించి చికిత్స అందించాలి. తమ జీవాల సంరక్షణతో పాటు తోటివారి జీవాలు కూడా ఈ ప్రాణాంతక వ్యాధిభారిన పడకుండా చూసుకోవాలని సూచించారు.

వరద బాధితులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ-కోదాడరూరల్

వరద బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది అని మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలో రెండు గ్రామాలు తొగర్రాయి కూచిపూడి గ్రామాలలో వరద ఉధృతి బాగాఉందని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు 1100 కుటుంబాలకు నిత్యవసర వస్తువులు ఇవ్వడం జరిగింది అన్నారు. రెండు గ్రామాలలో 20 ఇండ్లు కూలిపోయాయి అని వాటిలో ఐదు ఇండ్లు పూర్తిగా కూలిపోయాయని, పూర్తిగా కూలిపోయిన ఇండ్లకు లక్ష 30 వేల రూపాయలు నగదు, పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లకు ఎనిమిది వేల రపాయల వరకు ప్రభుత్వం ప్రకటించింది అని తెలిపారు. పశువులు వరదలు కొట్టకపోతే ఒక్కో పసువుకు 50 వేల రూపాయల చొప్పున ప్రభుత్వం ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం కాపుగల్లు పిఎసిఎస్ చైర్మన్ నంబూరు సూర్యం మాట్లాడారు. పనిచేయనీ వారు ఎక్కువగా మాట్లాడతారని ఇది పనిచేసే ప్రభుత్వమని కితబ్ ఇచ్చారు. అనంతరం భాషబోయిన భాస్కర్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పై ఘాటు వ్యాఖ్యలు చేస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, ఈర్ల సీతారామరెడ్డి, తొగర్రాయి దేవాలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు, భాషబోయిన భాస్కర్, వెంకటాచారి, ఈర్ల నర్సిరెడ్డి, బెంజిమెన్, నవరత్నం రెడ్డి, శరభయ్య, గ్రామశాఖ అధ్యక్షులు పులిరాజారావు, లతీఫ్ నాయకులు పాల్గొన్నారు.

కోదాడ తహసీల్దార్‌గా ఎండి.వాజిద్ అలీ

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడ తహసీల్దార్‌గా ఎండి.వాజిద్ అలీ బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సూర్యాపేట కలెక్టరేట్ నుండి కోదాడకు బదిలీ అయి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన సాయ గౌడ్ కలెక్టరేట్‌కు బదిలీ అయ్యారు.

ఫిల్లింగ్ స్టేషన్‌లో అవకతవకలు జరగలేదు

- అసిస్టెంట్ సివిల్ సప్లై ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-చింతలపాలెం



సాయి శ్రీనివాస ఫిల్లింగ్ స్టేషన్‌లో ఎటువంటి అవకతవకలు జరగలేదని అసిస్టెంట్ సివిల్ సప్లై ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని సాయి శ్రీనివాస ఫిల్లింగ్ స్టేషన్ పెట్రోల్ బంకులోఎటువంటి అవకతవకలు, ఎటువంటి మోసానికి, పెట్రోల్ లో ఎటువంటి వాటర్ లేదని డిప్యూటీ తాసిల్దార్ రామిరెడ్డి, ఎస్సై సైదిరెడ్డి, పౌర సరఫరాల ఆఫీసర్ వచ్చి చెకింగ్ చేసినారని, అంతకరెక్ట్‌గా ఉందనిరిపోర్టు ఇచ్చారు.

శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించుకోవాలి



నవతెలంగాణ-అర్వపల్లి

గణేశ్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్ఐ బి. రాంకోటి అన్నారు. బుధవారం శ్రీరామ ఫంక్షన్ హాల్ లో గణేశ్ ఉత్సవ కమిటీ ల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేశ్ విగ్రహాల వద్ద కమిటీ సభ్యులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అ సిబ్బంది రాజా, రమణ శ్రీను ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మత్తుపదార్థాలకు యువత దూరంగా ఉండాలి

- సీఐ శ్రీను నాయక్

నవతెలంగాణ-తుంగతుర్తి

పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో సైబర్ నేరాలు సైతం అదే విధంగా పెరిగిపోతున్నాయని,మత్తుపదార్థాలు, అసాంఘిక కార్యక్రమాలకు యువత దూరంగా ఉండాలని సీఐ శ్రీను నాయక్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైబర్ నేరాలపై ఏర్పాటుచేసిన అవగాహనా సదస్సులోఆయనమాట్లాడారు. విద్యార్థులు, యువకులు వాటికి బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు.సెల్ఫోన్లో ఇంటర్నెట్ సౌకర్యాన్ని మంచి కార్యక్రమాలకు ఉపయోగించుకోవాలని సూచించారు.సైబర్ నేరగాళ్ల వల్ల మోసాలకు గురికావద్దని బ్యాంకు ఖాతా ఏటీఎం కార్డు వివరాలు ఓటిపి వివరాలు ఎవరికి ఇవ్వొద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ భగవాన్ హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు సహదేవ్ ఉపాధ్యాయ బృందం కళాబృందం ఇన్‌చార్జి ఎల్లయ్య,గోపయ్య,గురులింగం,కృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

పోషణ మహోత్సవాలను నిర్వహించాలి

నవతెలంగాణ-చిలుకూరు

ఏడవ పోషణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించాలని సిరికొండ కవిత అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని నాలుగోవ అంగనవాడి కేంద్రంలో ఏడవ పోషణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిల్లలు తల్లులు గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

స్నేహితురాలి కుటుంబానికి సాయం



నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని భోగారం గ్రామంలో ఇటీవల గుర్రం పారిజాత భర్త నరేందర్ అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితురాలు, కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు గాదె శోభారాణి, మరికొంత మంది స్నేహితురాళ్ళు బుధవారం పారిజాత ఇంటికి వెళ్లి ఆమెను పరామర్శించి శోభారాణి పదివేల రూపాయలు, ఇతర స్నేహితులు తమకు తోచిన ఆర్థిక సహాయాన్ని అందించి బాసటగా నిలిచారు. సాయం చేసిన వారిలో గోగు ఝాన్సీ రాణీ, రాపోలు హేమలత, కూరేళ్ళ నవనీతలు ఉన్నారు. ఇబ్బందుల్లో ఉన్న తమ స్నేహితురాలి కుటుంబాన్ని ఆదుకోవడానికి ఎవరైనా ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేయదలచిన వారు 6302945122 ఫోన్ పే లేదా గూగుల్ పే ద్వారా అందజేయగలరని ఆమె కోరారు.

'విద్యుత్ ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి'



నవతెలంగాణ-రామన్నపేట

విద్యుత్ శాఖలో పనిచేసే ఉద్యోగులు ఉద్యోగ విరమణ అనంతరం పెన్షన్ సౌకర్యం కల్పించాలని చౌటుప్పల్ డివిజనల్ ఇంజనీర్ విజయ భాస్కర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం విద్యుత్ శాఖ నుండి లైన్మెన్‌గా ఉద్యోగ విరమణ పొందుతున్న దావుల మల్లయ్య ఉద్యోగ విరమణ సమావేశంలో పాల్గొని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ చౌటుప్పల్ డివిజన్ కార్యవర్గం ఆధ్వర్యంలో మల్లయ్య దంపతులను దండలు ఘనంగా సత్కరించి, వీడుకోలు పలికారు. అనంతరం డివిజన్ అధ్యక్షులు అల్లె రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో యాదాద్రి జిల్లా అధ్యక్షులు పడిగం యాదగిరి జిల్లా కార్యదర్శి యస్ అమర్నాథ్, చౌటుప్పల్ డివిజన్ కార్యదర్శి జి సోమేశ్వర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, తిరుమలయ్య, శ్రీనివాస్ రెడ్డి, విజయ, వెంకటేశం, శ్రీధర్, నరసింహ, మీర్జా షకీల్ బేగ్, రమేష్ రెడ్డి, రాములు, మల్లయ్య, సురేష్, శ్రీనివాస్, నరేందర్, చాంద్ భాష, వేణు, ప్రభాకర్ పాల్గొన్నారు.

బునాదిగాని చెరువును మినీ రిజర్వాయర్‌గా మార్చాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ డిమాండ్

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మూసీ ప్రక్షాళన, బునాదిగాని, భీమలింగం కాలువల్లోకి గోదావరి జలాలను అందించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) జిల్లా కమిటీ మంగళవారం చేపట్టిన మోటార్ సైకిల్ యాత్ర బృందం రెండవ రోజు బుధవారం పహిల్వాన్ పురం గ్రామంలో బునాది గాని చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ.. బునాదిగాని కాల్వ పైభాగం నుండి వెళ్తున్న కాళేశ్వరం ప్రాజెక్టు కాలువకు తూమును ఏర్పాటు చేసి బునాదిగాని చెరువును గోదావరి జలాలతో నింపాలని డిమాండ్ చేశారు.

దీనిపై ప్రభుత్వం వెంటనే ప్రణాళికలు రూపొందించేలా భువనగిరి, ఆలేరు, తుంగతుర్తి అధికార పార్టీ ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. బునాదిగాని చెరువులో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని కోరారు. అదేవిధంగా కాలువ ఆక్రమణకు గురికాకుండా ప్రభుత్వం సర్వే చేయించి కాపాడాలన్నారు.

2006లో ప్రారంభమైన బునాది గాని కాలువ 18 సంవత్సరాలు అవుతున్నా పూర్తి చేయలేకపోయారని 98 కిలోమీటర్ల కాలువను ఇప్పటి వరకు కేవలం 34 కిలోమీటర్లు మాత్రమే పూర్తి చేశారన్నారు. రూ.269 కోట్లు కేటాయిస్తే కాలువ పూర్తి అవుతుందని ప్రభుత్వానికి గతంలో ప్రతిపాదనలు పంపినా.. నేటికి నిధులు విడుదల చేయలేదన్నారు. ఇటీవల నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భువనగిరిలో జరిగిన సమావేశంలో కాలువ పూర్తి చేస్తామని చెప్పారు తప్ప నిధులు మంజూరుపై ఎలాంటి ప్రకటన చేయలేదన్నారు.

ఈ కార్యక్రమంలో మోటార్ సైకిల్ యాత్ర బృంద సభ్యులు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, గడ్డం వెంకటేష్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, పిఎస్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి, తుర్కపల్లి సురేందర్, అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్, వలిగొండ మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్,శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి భిక్షపతి, స్థానిక నాయకులు బంధారపు దనుంజయ్య, రేపాక ముత్యాలు, రాగీరు కృష్ణ స్వామి పాల్గొన్నారు.

కాలువను వెడల్పు చేసి దర్మారం వరకు నీళ్ళు అందించాలి

భువనగిరికలెక్టరేట్ : బునాదిగాని కాలువను వెడల్పు చేసి ధర్మారం వరకు సాగునీరు అందించాలని ఎండీ.జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భువనగిరి మండల పరిధిలోని యర్రంబెల్లి, నమాత్ పల్లి, నందనం, అనాజిపురం గ్రామాలలో బునాదిగాని కాలువ పూర్తి చేయాలని, మోసినీళ్లకు బదులుగా ప్రత్యామ్నాయంగా గోదావరి జలాలు అందించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మోటార్ సైకిల్ ఆయా గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు గడిచిన నేటికీ బునాదిగాని కాలువను పూర్తి చేయక పోవడం పాలకుల నిర్లక్ష్యం అనే విమర్శించారు. ఇప్పటికైనా నిధులు కేటాయించి వెంటనే కాలువను పూర్తి చేసి సాగునీరు అందించాలని వారు డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ మూసీ జల కాలుష్యం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న పరిస్థితి ఉన్నదని మూసీ జలాలతో పండిన పంటలు, కూరగాయలు, పాలు, చేపలు, కళ్ళు విషముగా మారుతున్న పరిస్థితి ఉన్నదని ఆవేదన వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొమటిరెడ్డి చంద్రారెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ్మ, మూసీ ప్రక్షాళన – గోదావరి కృష్ణ జలాల సాధన వేదిక మండల కన్వీనర్ ఏదునూరి మల్లేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య, అనాజిపురం నీటి సంఘం మాజీ చైర్మన్ గునుగుంట్ల శ్రీనివాస్, అనాజిపురం పాల సంఘం చైర్మన్ లక్ష్మి, సిపిఎం మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్, జిట్టా అంజిరెడ్డి, కొండాపురం యాదగిరి, ఎదునూరి వెంకటేశు, వడ్డే బోయిన వెంకటేష్ సుర్పంగ ప్రకాష్, ముచ్చపతి బాలయ్య, ఎండి జహంగీర్, అయితరాజు కిష్టయ్య, ముత్యం ప్రకాష్, సిద్దిరాజు, కడారి కృష్ణ, తోటకూరి మల్లేష్, బొల్లెపల్లి పరమేష్‌లు పాల్గొన్నారు.



13న మూసీ ప్రక్షాళన, గోదావరి జలాల సాధన సదస్సు

- రైతుసంఘం జిల్లా నాయకులు బూర్గు కృష్ణారెడ్డి



నవతెలంగాణ-చౌటుప్పల్

ఈ నెల 13న పోచంపల్లిలోని జేవీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న మూసీ ప్రక్షాళన, గోదావరి, కృష్ణ జలాల సాధన కోసం కాల్వల్లో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం కోసం నిర్వహిస్తున్న సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా నాయకులు బూర్గు కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో రైతుసంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. మూసీ జల కాలుష్య విముక్తి కోసం పిలాయిపల్లి కాల్వ, ఇతర కాల్వలు పూర్తిచేయాలని, ప్రత్యామ్నాయంగా గోదావరి, కృష్ణ జలాలను అందించాలని డిమాండ్‌చేశారు. కాల్వల్లో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. పోచంపల్లిలో నిర్వహించే సదస్సుకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) పట్టణకార్యదర్శి బండారు నర్సింహా, రైతుసంఘం పట్టణ అధ్యక్షులు ఆకుల ధర్మయ్య, నాయకులు బొడ్డు అంజిరెడ్డి, దోనూరి బుచ్చిరెడ్డి, జక్కిడి రమణారెడ్డి, పడమటి మోహన్‌రెడ్డి, యాట బాలరాజు, ముత్యాలు, పొన్నగోని కృష్ణ, జక్కిడి రాజిరెడ్డి, బోయ యాదయ్య పాల్గొన్నారు.

ఆత్మహత్యల నివారణ వారోత్సవం



నవతెలంగాణ-భువనగిరి

జీవితం ఎంతో విలువైనదని ఆత్మహత్యలు చేసుకోవద్దని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎల్ యశోద తెలిపారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆత్మహత్య నివారణ వారోత్సవం కార్యక్రమం సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏల్.యశోద మాట్లాడుతూ విద్యార్థులు చదువులో ఫెయిల్ అయినామని ఆత్మహత్యలు చేసుకోరాదన్నారు. జీవితం ఎంతో విలువైనదని, చదువు ద్వారా భవిష్యత్తు దొరుకుతుంది, కానీ చదువు మాత్రమే భవిష్యత్తు కాదన్నారు. సమస్యలు ఏమున్నా టోల్ ఫ్రీ నెంబర్14416 ఫోన్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని తెలియజేశారు. అనంతరం డాక్టర్ ఎం సుమన్ కళ్యాణ్, మానసిక వైద్యులు డాక్టర్ ప్రీతి స్వరూప్ మాట్లాడుతూ జీవితం ఎంతో విలువైనదని చదువులో ఫెయిల్ అయితే ఆత్మహత్యలు చేసుకోరాదన్నారు. ఆత్మహత్యలు చేసుకోవాలనుకున్న వారి లక్షణాలు ముందుగా ఆత్మహత్యల గురించి తెలుసుకోవడం, పురుగుల మందు దగ్గర పెట్టుకోవడం ,అందరికీ దూరంగా ఉండడం, బతకడానికి ఇంకేం ఉందని బతుకు మీద విరక్తి చెందడం, దీర్ఘకాలిక వ్యాధుల నుండి ఉపశమనం లభించక జీవితం పై విరక్తి పొందడం, భార్యాభర్తల కొట్లాట ఆత్మ హత్యలకు దారి తీయడం ,చిన్న చిన్న విషయాలకు తగులాడడం ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమన్నారు. ఇలాంటి ఏ సమస్యలున్న ఆత్మహత్యలు చేసుకోవద్దని 14416 కు టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయగలరని లేదా జిల్లా ఆసుపత్రి భువనగిరిలో తను ఉంటానని అతని దగ్గర కు వచ్చి నేరుగా కలిసి మీ సమస్యలను వివరించాలని తెలియజేశారు. ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ పాపి రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి దగ్గర చదువుకునే శక్తి సామర్థ్యాలు ఉంటాయని దానిని సానబట్టితే అనుకున్నది తప్పకుండా సాధిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి సిబ్బంది సాయి రెడ్డి, వసంత శివ పాల్గొన్నారు.

30న చలో హైదరాబాద్.. ఇందిరాపార్క్ వద్ద ధర్నా

- ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్



నవతెలంగాణ-ఆలేరుటౌను

కేంద్రంలో మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఐఎఫ్‌టీయూ అఖిల భారత కమిటీ పిలుపు మేరకు రెండు ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 30న చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ చౌక్ ధర్నా విజయవంతం చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ కార్మికులకు కర్ష కులకు పిలుపునిచ్చారు. ఆలేరు మండల కేంద్రంలో బుధవారం సీపీఐఎం న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రధానంగా నాలుగు లేబర్ కోడ్‌లు, మూడు క్రిమినల్ చట్టాలను రద్దు చేయాలన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను వంద రోజులలో అమలు చేస్తామని చెప్పడం అత్యంత దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్నప్పటికి కార్మికుల డిక్లరేషన్ అమలుకు పూనుకోలేదని,రాష్ట్రంలో 73 కు పైగా ఉన్న షెడ్యూల్డ్ కార్మికుల జీ ఓ లను పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విడుదల చేయలేదని,పైగా భవన ఇతర నిర్మాణ రంగ కార్మికుల వెల్ఫేర్ బోర్డ్ నుండి క్లేమ్స్ ఇతర బెనిఫిట్స్, సౌకర్యాల అమలు ను ఇన్సూరెన్స్ సంస్థలకు అప్పగించడానికి పూనుకోవడం భవన నిర్మాణ రంగ కార్మికుల ప్రయోజనాలను కాలరాయడమేనని, భవిష్యత్తును అంధకారం చేయడమేనని అన్నారు. సెప్టెంబర్ 30న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే కార్మికుల మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు ఇక్కిరి కుమార్, ఆలేటి వెంకటేష్, గుండె కుమార్,మైల నాగరాజు, గంగాధరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సొంత ఇంటి కల నిజం చేయడమే లక్ష్యం

సెఖ్మెట్ ఫార్మా వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆప్టిమస్ డ్రగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఓఓ ఎస్ భాస్కరన్



నవతెలంగాణ-బొమ్మలరామారం

పేదల సొంతింటి కల నిజం చేయడమే లక్ష్యం సెఖ్మెట్ ఫార్మా వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆప్టిమస్ డ్రగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఓఓ ఎస్ భాస్కరన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని రామలింగంపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబాలకు రెండు కోట్ల యాభై లక్షల వ్యయంతో నిర్మించిన 26 గృహాలను సెఖ్మెట్ ఫార్మా వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆప్టిమస్ డ్రగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ గ్రూప్స్ ప్రతినిధులు బుధవారం పేదలకు ఇండ్ల అంకితం చేసినట్టు తెలిపారు. అనంతరం సీహెచ్ఆర్ఓఓ గండూరి ఉమారావ్, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ హెచ్ఆర్వో మల్లికార్జున్ జోషుల, ఏవిపి ఆపరేషన్ జి సుబ్రహ్మణ్యం, అసోసియేట్ డైరెక్టర్ హెచ్ఆర్ దేవేందర్‌రెడ్డితోపాటు గ్రూప్స్ సంబంధిత ప్రతినిధులు మాట్లాడుతూ.. రామలింగంపల్లి గ్రామ శివారులో నెలకొల్పిన ఆప్టిమస్ డ్రగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో స్థానికులకు ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు దేవాలయాల అభివృద్ధికి గ్రామ అభివృద్ధికి తోడ్పాటును అందించడంతోపాటు గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి మొదటి దశలో 26 మందికి ఇళ్లను నిర్మించి పేదవారికి అంకితం చేయడం తమకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పిస్తూ ఇల్లు లేని వారికి ఇండ్లను నిర్మిస్తూ గ్రామ అభివృద్ధికి తోడ్పడుతున్న గ్రూప్ సంస్థలను గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సింగిర్తి మల్లేశం,ఎంపీటీసీ సభ్యులు హెర్వ హేమంత రెడ్డి,మాజీ ఎంపీపీ తిరుపతిరెడ్డి,తాజా మాజీ సర్పంచ్ యంజాల కళా, ఉప సర్పంచ్ తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు యాంజాల సత్యనారాయణ, గ్రామ కార్యదర్శి సిహెచ్ మల్లేశం,గ్రామ పెద్దలు బి నరసింహారెడ్డి,రాంరెడ్డి, ప్రవీణ్ యాదగిరి పాల్గొన్నారు.

జిల్లా వ్యవసాయ అధికారి ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-రాజాపేట

మండలంలో జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ బుధవారం ఆకస్మికంగా సందర్శించి రుణమాఫీ ప్రక్రియలో భాగంగా రేషన్ కార్డు లేని వారి వివరాల సేకరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. నిర్వహణ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. చల్లూరు గ్రామంలోపంట వివరాల నమోదు కార్యక్రమాన్ని కూడా ఆయన పరిశీలించారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంట రాజపేట మండలం వ్యవసాయ అధికారిని అపర్ణ, ఏఈవోలు అంజయ్య ప్రణీత కవిత, వినీత రైతులు పాల్గొన్నారు.

రైతు భరోసా హామీ ఉత్తదే

- ప్రజా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెంట రమేష్

నవతెలంగాణ-రాజాపేట

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు భరోసా హామీని అమలు పరుస్తామని, రాష్ట్రంలో రైతు భరోసా హామీపై రాష్ట్ర ప్రభుత్వం నోరు విప్పడం లేదనీ ప్రజా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెంట రమేష్ అన్నారు. రైతు భరోసా హామీ ఉత్తదే అయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతాంగాన్ని మోసం చేస్తుందన్నారు.ఖరీఫ్ సీజన్ పంట పెట్టుబడి మే,జూన్ నెలలో సహాయం చేయాల్సి ఉంది.ఖరీఫ్ సీజన్ పంట పూర్తి కావస్తున్న రైతులకు రైతు భరోసా డబ్బులు ఇవ్వడం లేదన్నారు.వచ్చే నెల అక్టోబర్ లో రబీ పంట సాగు మొదలవుతుంది.రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా హామీ పథకం పై స్పష్టమైన వైఖరిని ప్రకటించాలన్నారు.రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు.రైతు భరోసా డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పట్టణంలో బుధవారం మరణించిన రిక్షా కార్మికుడు కర్రే రాములు కుటుంబాన్ని, కొన్ని రోజుల క్రితం మరణించిన కాసుల బాధ హరి బాబు, కటకం ఆంజనేయులు తల్లి, రిపోర్టర్ ఎండి జహంగీర్ భార్య కుటుంబాలను ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ , పత్తి వెంకటేష్, బీదని మధు, దయ్యాల సంపత్, కూతాటి అంజన్ జూకంటి చిన్న ఉప్పలయ్య, పెద్ద ఉప్పలయ్య, మొర్తల రమణారెడ్డి, సీస సత్తయ్య గౌడ్, ఎండి జమాల్, పులిపలుపుల శంకరయ్య పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-రాజాపేట

మండల కేంద్రానికి చెందిన మాజీ ఉపసర్పంచి బెజుగం రాజేశ్వర్, సోదరులు నాగభూషణం, బెజుగం శ్రీనివాసులు మాతృమూర్తి బెజగం రాధమ్మ ఇటీవల మృతి చెందగా బుధవారం తెలంగాణ రాష్ట్ర తాజా మాజీ సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి, బీర్ల ఫౌండేషన్ కోఆర్డినేటర్ బీర్ల శంకర్ పరామర్శించారు. రాధమ్మ చిత్రపటం వద్ద పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు గౌటే లక్ష్మణ్, మాజీ సర్పంచి అంకతి బాలయ్య, పాముకుంట కాంగ్రెస్ నాయకులు రంగ నరేష్ తదితరులు ఉన్నారు.

దర్గా షెడ్డు అక్రమ నిర్మాణం తొలగించాలి

- బజరంగ్ దళ్ జిల్లా కోకన్వీనర్ మార్క శ్రవణ్

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రి గేటు వద్ద దర్గా షెడ్డు అక్రమ నిర్మాణం వెంటనే అధికారులు తొలగించాలని బజరంగ్ దళ్ జిల్లా కోకన్వీనర్ మార్కాశ్రవణ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన సోషల్ మీడియా ద్వారా వివరాలు చెప్పారు. గతంలో తహసిల్దార్, ఎంపీడీవో, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేయగా దర్గా షెడ్డు నిర్మాణాన్ని తొలగించగా తిరిగి మళ్లీ నిర్మించిన షెడ్డును అధికారులు తొలగించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే దర్గా షెడ్డు నిర్మాణం తొలగించక పోతే బజరంగ్ దళ్ రంగంలోకి దిగి తొలగిస్తారని మార్కాశ్రవణ్ హెచ్చరించారు.

భూదానోద్యమ స్ఫూర్తి వినోబాభావే

- గాంధీ గ్లోబల్ చైర్మెన్ గున్న రాజేందర్ రెడ్డి
- ఘనంగా వినోబభావే 129వ జయంతి



నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

దేశంలో ఎక్కడా జరగని భూదానోద్యమం వినోబాభావే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో భూదాన్ పోచంపల్లిలో జరిగిందని గాంధీ గ్లోబల్ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం వినోబాభావే 129వ జయంతిని పురస్కరించుకొని వినోబ భావే, వెదిరి రామచంద్ర రెడ్డి కాంస్య విగ్రహాలకు నివాళులు అర్పించి మాట్లాడారు. పోచంపల్లి ప్రాంతానికి చెందిన వెదురు రామచంద్రారెడ్డి తనకున్న దాంట్లో 100 ఎకరాల భూదానం చేసిన ఘనత పోచంపల్లికి దక్కుతుందని అన్నారు. దేశంలోనే 18 రాష్ట్రాలలో 44 లక్షల ఎకరాలు భూమిని సేకరించి లక్షల కుటుంబాల పేదలకు భూదానం చేసిన ఘనత వినోబాభావే స్ఫూర్తిదాయకమన్నారు. పేదలకు భూదాన భూములు దక్కయన్నారు భూదాన్ భూములను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వినోబబావే పోచంపల్లిని రెండవ జన్మస్థలంగా భావించాలని కొనియాడారు.రాష్ట్రంలో తెలంగాణలో ఏ ప్రాజెక్టు కట్టిన ఏ పరిశ్రమలు స్థాపించిన దళితులు పేదల భూములే లాక్కుంటున్నారని ఆదివాసులు క్రమంగా నిర్వసితులై అనాదులై పోతున్నారని అన్నారు ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ఆయాంలో కొత్తగూడెం పోచంపల్లి డబుల్ రోడ్డు మంజూరు వినోబావే ఆశ్రమం ఏర్పాటు చేసుకున్నామన్నారు చేనేత కార్మికుల క్లస్టర్లు ఏర్పాటు చేసుకొని చేనేత కార్మికుల సమస్యలు పరిష్కారం చేసుకోవలసిన అవసరం ఉందన్నారు ప్రతి పేదవాడు భూదాన్ యజ్ఞం బోడు ద్వార 60 గజాలు భూమి ఇల్లు కట్టుకుందామని అనుకుంటే వాళ్ళ దగ్గర నుంచి లాక్కునే పరిస్థితి చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో గునిగంటి మల్లేశం కొయ్యడ నరసింహ కర్నాటి అంజమ్మ మురళి భూదాన యజ్ఞం బోర్డు సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

మోకు దెబ్బ జిల్లా అధ్యక్షునికి సన్మానం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండల పరిధిలోని కొలనుపాక గ్రామానికి చెందిన దూడల రమేష్‌గౌడ్‌కు సర్వాయి పాపన్న మోకు దెబ్బ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుని ఎంపిక చేసినందుకు, మాజీ సర్పంచ్ మోత్కూరి ఐలయ్య ,అఖిలపక్ష నాయకులు బుధవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మోత్కూరి ఐలయ్య మాట్లాడుతు గ్రామానికి చెందిన రమేష్ గౌడ్ కు జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చినందుకు వ్యవస్థాపక అధ్యక్షులు జక్కె వీరస్వామిగౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. దూడల రమేష్ గౌడ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న మోకు దెబ్బ సంఘాన్ని జిల్లాలో బలోపేతంగా చేస్తానని, సర్వాయి పాపన్న విగ్రహాలు లేని దగ్గర విగ్రహాలు నిర్మిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న మోగు దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి. విశ్వనాథం గౌడ్ ,మండల అధ్యక్షులు పోతుగంటి. సంపత్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి దూడల. సాగర్ గౌడ్, మామిడాల అశోక్, గొట్టం విజేందర్ రెడ్డి, గంగుల శ్రీనివాస్,తుంగ కుమార్, డాక్టర్ బైరి రమేష్ గౌడ్, బాధిని కాలిదాస్, మామిడాల భానుచందర్, మోతే మైసయ్య, మామిడాల నరసింహులు, మామిడాల బాల మల్లేష్, కారింగుల యాదగిరి, గిరిరాజు వెంకటయ్య ,గాదె సోమిరెడ్డి, వాన రాశి నర్సింహులు, నల్లగోని శ్రీనివాస్ గౌడ్ ,ఎదునూరి భాస్కర్ ,తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యం

- మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ అభివృద్ధే తన లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. బుధవారం మున్సిపల్ కేంద్రంలోని 9వ వార్డులోని మల్లికార్జున నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని గెలిపిస్తే కాలనీని అభివృద్ధి చేస్తానని ఇచ్చిన హామీని ఎమ్మెల్యే నిలబెట్టుకున్నారని తెలిపారు. మున్సిపాలిటీలో సమస్యలను అన్ని విధాలుగా పరిష్కారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ దండ హిమబిందుఅరుణ్‌కుమార్, సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా, కాంగ్రెస్‌పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, నాయకులు బొడిగె బాలకృష్ణగౌడ్, చెరుకు లింగస్వామి, చిలుకల శ్రీనివాస్‌యాదవ్, నల్ల పర్వతాలుయాదవ్, శంకర్, గుణమోని కృష్ణ, మల్లేశం పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో ఉద్యోగుల పాత్ర కీలకం

- అదనపు కలెక్టర్ గంగాధర్

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ఫలాలను ప్రజలకు అందించడంలో ఉద్యోగుల పాత్ర గొప్పదని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్ అన్నారు. బుధవారం స్థానిక ఎస్ఎల్ఎన్ ఫంక్షన్ హాల్‌లో ఎలక్షన్ ఆఫీసర్ రామారావు సమక్షంలో జిల్లా గజిటెడ్ ఉద్యోగుల అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ప్రకటించారు. జిల్లా గజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా జగన్మోహన్ ప్రసాద్, జనరల్ సెక్రెటరీగా శ్రీనివాస్, కోశాధికారిగా హరికృష్ణ, ఇతర కార్యవర్గ సభ్యు లు ఎన్నిక కాబడ్డారు. కార్యక్రమానికి రాష్ట్ర ఉద్యోగ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నూతన ఉద్యోగుల సంఘం కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు ఒక వారధిగా పనిచేస్తున్నాయన్నారు. అ సమస్యల సాధనలో ప్రజలకు సహాయకారిగా ఉన్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల మంది ఉద్యోగులు జేఏసీ రూపంలో ఒక తాటిపై ఉన్నారన్నారు. అపరిష్కృతంగా ఉన్న సమస్యలను సామరస్య పూర్వక వాతావరణంలో పరిష్కరించుకుంటామని, ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ కోసం అన్ని సంఘాలు కృషి చేస్తున్నాయని, ప్రజలలో భాగస్వాగమైన మనం విపత్తుల సమయంలో రాష్ట్ర ప్రభుత్వానికి సహకారం, తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. సామరస్యకంగా మన హక్కులను కాపాడుకుంటూ సమస్యలను పరిష్కరించుకుంటామని అన్నారు. అవసరమైనప్పుడు అదనంగా పనిచేస్తామని, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుంటామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర గజిటెడ్ ఉద్యోగుల సంఘం కోశాధికారి మందడి ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర గజిటెడ్ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు జగన్, రాష్ట్ర పంచాయతీరాజ్ మినిస్టీరియల్ సర్వీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సత్యనారాయణ రెడ్డి, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షునిగా జగన్మోహన్ ప్రసాద్



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

గెజిటెడ్ ఉద్యోగుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షునిగా జగన్మోహన్ ప్రసాద్ బుధవారం ఎన్నికయ్యారు. కాగా ఆయన గతంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడిగా ఏడు సంవత్సరాలు పనిచేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులందరూ సమిష్టిగా కృషిచేసి యాదాద్రి భువనగిరి జిల్లాను అగ్ర భాగాన ఉంచాలని కోరారు. రాష్ట్ర నాయకత్వ ఆదేశాల మేరకు జిల్లాలో పనిచేస్తానని తెలిపారు. తను ఎన్నికకు సహకరించిన ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని కలిసిన బోడ స్వామి



నవతెలంగాన-చిట్యాల

నల్లగొండ జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మెన్ చిట్యాల మున్సిపాలిటీ కి చెందిన బోడ స్వామి బుధవారం రోడ్డు భవనాల శాఖ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లను బంజారాహిల్స్ లో వారి నివాసాల దగ్గర వేర్వేరుగా కలిశారు. వారిని పూల బోకే శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, గద్దపాటి రమేష్, మేడి శ్రీను, మేడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్తు అందించాలి: ఎమ్మెల్యే



నవతెలంగాణ-దేవరకొండ

పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా గృహాలకు మరింత నాణ్యమైన విద్యుత్తు అందించాలని ఎమ్మెల్యే నేనా వత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని 8వ వార్డు గాంధీ నగర్, తిరుమల తిరుపతి కళ్యాణ మండపం మరియు10వ వార్డు అయ్యప్ప నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన 100కేవీ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం కౌన్సిలర్లు ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యూనూస్,మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, వైస్ చైర్మన్ రహతల్లి, పున్న వేంకటేశ్వర్లు, మాజి మున్సిపల్ చైర్మన్ దేవేందర్ నాయక్, హన్మంతు వెంకటేష్ గౌడ్, కౌన్సిలర్లు నేతల భాగ్యలక్ష్మి శ్రీనివాస యాదవ్, జయప్రకాష్ నారాయణ, రైస్ , ,గాజుల మురళి, పొన్నబోయిన సైదులు, శ్రీశైలం యాదవ్, శిరందాస్ కృష్ణయ్య, కిన్నెర హరికృష్ణ, తౌఫిక్, లక్ష్మీపతి, కిరణ్,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

సైదులు కుటుంబాన్ని పరామర్శించిన దైద రవీందర్



నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన వడ్డేపల్లి సైదులు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేచేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్న గౌడ్, నందిపాటి మహేష్, చుక్క గణేష్, మామిడి నగేష్ గౌడ్, దేశపాక శ్రవణ్, చోల్లుటి సాయిరాం, మావిళ్ల దానయ్య, కట్టెల లింగస్వామి, బొజ్జ శంకర్, ఎర్ర వెంకటేష్, కొత్త నాగరాజు, బోయపల్లి వెంకన్న, వరికుప్పల ఎల్లయ్య, చిలువేరు మల్లికార్జున్, ఎస్ కె బాబు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట 76వ వారోత్సవాలు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 76వ వారోత్సవాలను పురస్కరించుకొని బుధవారం ఆలేరులో బస్ స్టేషన్ వద్ద కటుకూరి రామచంద్ర రెడ్డి, సుశీల దేవి విగ్రహాల దగ్గర సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైన అమరవీరులందరికీ శ్రద్ధాంజలి ఘటించారు. భూమి కొరకు, భుక్తి కొరకు ,తెలంగాణ విముక్తి కొరకు జరిగిన పోరాటంలో అమరులైన రామచంద్ర రెడ్డి ,సుశీల దేవి, కోళ్ల కిషన్, బండ్ల నరసింహులు, యాదగిరి రెడ్డి, కర్రే మల్లయ్య, కాంగ్రెస్ గోరంతల రామచంద్ర రెడ్డి, ఆరుట్ల రామచంద్ర రెడ్డి, ఆరుట్ల కమలాదేవి వందల మంది అమరులయ్యారని గుర్తు చేశారు. కట్కూరి రామచంద్రారెడ్డి, కట్కూరి సుశీల దేవి, బండ్ల నరసింహ, పోశయ్య, సాయిలు, మంతపురి కర్రె మల్లయ్య, ఆకార యాదమిరెడ్డి, భాదురిపేట గోరంట్ల రామచంద్రారెడ్డి , వస్పర్ సిద్దయ్య, స్తూపాలను సందర్శించి నివాళు లర్పించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ ఆలేరు పట్టణం, మండలంలో అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్యాణ్ కృష్ణ, బండి జంగమ్మ, చౌడబోయిన పరుశరాములు, ధారవోదయ , పోతు ప్రవీణ్, కొండబోయిన రవి , మాటూరి జానమ్మ, ఆయిల్ సత్తయ్య ,పల్లె శీను, పేరు భాగ్యమ్మ, గింజ హేమలత, ఉదయ ,సరళ, కల్లపెల్లి మహేందర్, నర్సమ్మ, కటుకూరి రాంగోపాల్ రెడ్డి, సరిత, రేణుక, నవనీత, బొడ్డు ఆంజనేయులు, గిరబోయిన స్వామి పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ సాగుతో నికర లాభం

- జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి వివి.ఎస్ సాయిబాబా



నవతెలంగాణ-చండూరు

ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు కచ్చితమైన నికర లాభం ఉందని నల్లగొండ జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి వి.వి.ఎస్. సాయిబాబా, హార్టికల్చర్ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ఎస్.శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని బంగారిగడ్డ గ్రామంలోని రైతు వేదికలో రైతులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పామ్ ఆయిల్ మొక్కలు వేసుకున్న రైతులకు ఒక్క ఎకరానిరూ. 4,200పెద్ద ఎత్తున సబ్సిడీ ఇస్తుందనివారు అన్నారు. ఎస్సీ, ఎస్టి రైతులకు 100శాతం, బీసీ రైతులు మరియు ఐదు ఎకరాల లోపు ఉన్న ఓసి రైతులకు 90శాతం రాయితిని ఇస్తుందన్నారు. ఓసి రైతులందరికీ80 శాతంరాయితి ని ఇస్తుందని, దీనితోపాటు రైతులు మాత్రం7 శాతం జిఎస్టినీ కట్టాలని, 11 శాతం జీఎస్టీని ఉద్యాన శాఖ భరిస్తుందన్నారు. ఆయిల్ ఫామ్ వేసుకున్న రైతులకు నాలుగు సంవత్సరాల నుండి పంట దిగుబడి ప్రారంభమై, 35 సంవత్సరాల వరకు పంట దిగుబడి వస్తుందని తెలిపారు. త్వరలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని నల్లగొండ జిల్లాలో ఏర్పాటు చేస్తామన్నారు. మునుగోడు క్లస్టర్ హార్టికల్చర్ అధికారి విద్యాసాగర్ మాట్లాడుతూ,మునుగోడు క్లస్టర్ పరిధిలోని మునుగోడు,చండూరు, నాంపల్లి, మర్రిగూడ, గట్టుప్పల్ మండలాలలో ఇప్పటికే202మంది రైతులు850 ఎకరాలలో సాగు చేస్తున్నారని తెలిపారు. అనంతరం నెటాపిమ్ కంపెనీ సీనియర్ అగ్రోనోమిస్ట్ అధికారి సుబ్బారావు మాట్లాడుతూ,మొక్కలకు నీటి యజమాన్యం, ఎరువుల యజమాన్యం గురించి రైతులకు చక్కగా వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చరల్ అధికారి ఎస్. శ్రీనివాస్, నెటాపిమ్ కంపెనీ సౌత్ ఇండియా అగ్రో నోమిస్ట్ అధికారి ఏ.వి సుబ్బారావు, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ కంపెనీ డిప్యూటీ జనరల్ మేనేజర్ బి. యాదగిరి,నల్లగొండ జిల్లా ఫుడ్స్ లిమిటెడ్ కంపెనీ మేనేజర్ నర్రా రవీందర్ రెడ్డి, పతాంజలి కంపెనీ ఫీల్డ్ అసిస్టెంట్స్ యాదయ్య, మోహన్, సురేష్,స్వామి,వెంకటేష్,శ్రీనుతో పాటు120 మంది రైతులు పాల్గొన్నారు.

ప్రమాద హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసిన పోలీసులు



నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

వెంకి పెల్లి సుబ్బు చావుకొచ్చినట్లు క్వారీ లీజుకు తీసుకొని కోట్ల రూపాయల విలువైన గ్రానైట్ రాయిని అమ్ముకొని గాలికి వదిలేసి గాతుల్లో పడి అమాయకులు, మూగజీవాలు మృతి చెందడం తో చట్టపరంగా పోలీసులకు తప్పని ఇబ్బందుల కారణంగా చివరికి పోలీసులే క్వారీ గుంటల చుట్టూ ముళ్ళకంచవేసి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

వివరాల్లోకి వెళితే ఆత్మకూరు మండలం బొప్పారం గ్రామంలో గత పది సంవత్సరాల క్రితం పాల్వంచ కొత్తగూడెం ప్రాంతానికి చెందిన కాంట్రాక్టర్ వీరు నాయక్ బొప్పారంలో క్వారీ స్థలాన్ని కొనుగోలు చేసి విలువైన గ్రానైట్ రాయిని తవ్వుకొని అమ్ముకున్నాడు. గత మూడు ఏళ్ళుగా క్వారీలో తవ్వకాలు నిలిపివేసి భారీ గుంటలను వదిలేసి వెళ్లాడు. ఆ గుంటల్లో వర్షాలకు నీరు చేరడంతో తరచూ ప్రమాదాలు సంభవించి పశుపక్షాదులతో పాటు ఇటీవల నలుగురు వ్యక్తులు మృతి చెందారు. భారీ గుంతల్లో రాళ్ల మధ్యన శవాలు చిక్కి అవి తీసేందుకు పోలీసులకు ప్రాణ సంకట%శీ%గా మారింది. ఈ విషయం పోలీసులు మైనింగ్ శాఖకు ఎన్ని ఫిర్యాదులు చేసినా క్వారీ యజమానిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కనీసం క్వారీ లీజు రద్దుచేసి గుంటలు పూడ్చే ప్రయత్నం చేయకపోవడంతో పోలీసులే పూనుకొని బుధవారం క్వారీ గుంతల చుట్టూ ముళ్ళకంప తో పాటు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. మైనింగ్ అధికారులు ఇప్పటికైనా క్వారీల యజమానుల నిర్లక్ష్యాన్ని గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తిని యువత కొనసాగించాలి



నవతెలంగాణ-క్లాక్ టవర్

భూమి, భుక్తి ,విముక్తి నినాదంతో ఆరంభమైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తిని నేటి యువత కొనసాగించాలని ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్ పిలుపునిచ్చారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన శౌర్యయాత్ర ఈ నెల 13న అప్పాజిపేట గ్రామంలో సాయంత్రం 6.00 గంటలకు నిర్వహించనున్నట్టు తెలిపారు. బుధవారం స్థానిక దొడ్డికొమరయ్య భవనంలో శౌర్యయాత్ర కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు ఎర్రబోతు రామిరెడ్డిని స్మరిస్తూ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. చిన్నతనములోనే భూమి,భుక్తి, విముక్తి కోసం పోరాటం చేసినఎర్రబోతు రామిరెడ్డికి ఉరిశిక్ష పడిందన్నారు వెట్టి చాకిరి కి వ్యతిరేకంగా సామాజిక న్యాయ సాధన, అక్షరాస్యత, అందరికీ అభివృద్ధి, సమసమాజ స్థాపన అనేదిశగా రైతాంగ సాయుధ పోరాటం సాగిందని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాడుయోధులు నంద్యాల శ్రీనివాస్ రెడ్డి భీమిరెడ్డి నరసింహారెడ్డి ధర్మాభిక్షం తో పాటు అదే గ్రామానికి చెందిన కోటగిరి ఈశ్వరయ్య కలిసి ఉద్యమంలో పాల్గొన్నారు. నేటి పాలకులు నాటి చరిత్రను వక్రీకరిస్తూ హిందూ ముస్లిం మత తగాధ గా చూపిస్తున్న విష ప్రచారాన్ని తిప్పి కొడుతూ సాగుతున్న శౌర్య యాత్ర అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి నలపరాజు సైదులు. పోలే సత్యనారాయణ, బొల్లు రవీందర్ కుమార్ లింగయ్య నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వాత్సల్యలో ఓరియంటేషన్‌డే వేడుకలు



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

జిల్లాలోని అనంతారం వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థుల ఓరియంటేషన్ డేను ఘనంగా నిర్వహించారు. వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మెన్ దరిపల్లి నవీన్‌కుమార్, కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్‌కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ దుర్గాప్రసాద్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కళాశాలలో గత 24 సంవత్సరాలుగా చక్కని సాంకేతిక విద్యను అందించి ఎంతోమంది గొప్ప ఇంజనీర్లను అందించామన్నారు. మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థుల ఉద్దేశించి కళాశాలలో చక్కటి సాంకేతిక సదుపాయాలు చాలా అనుభవజ్ఞులైన ప్రొఫెసర్ల సలహాలతో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని ప్రాంగణ నియామకాలు పొందాలని, విదేశాలలో విద్యా అవకాశాలు పొందాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి అకాడమిక్ ఇంచార్జ్ గొల్లెపల్లి సురేష్, హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ కక్కెర్ల రామకృష్ణ, గోగురి వెంకటేష్, సరుగు కరుణాకర్, బేతాళ నర్మద, గోధుమల ప్రతిభ, మధిర పరమేశ్వరి, రామాంజనేయులు, కొంక రేఖ, బత్తిని నర్మద, ముంజంపల్లి శృతి, నాన్ టీచింగ్ స్టాఫ్ స్వాపిక, కావ్య కల్పన, గోపాలకృష్ణ, శంకర్, చంద్రశేఖర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణకు వ్యతిరేకంగా నిరసన ధర్నా



నవతెలంగాణ-సూర్యాపేట

ఎస్సీ, ఎస్టి రిజర్వేషన్ల వర్గీకరణను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని న్యూఢిల్లీలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి సంఘీభావంగా బుధవారం స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం రైతు బజారు వద్ద ఎస్సీ రిజర్వేషన్ల వ్యతిరేక పోరాట సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సీ రిజర్వేషన్ల వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో కన్వీనర్స్ తల్లమల్ల హసేన్, మేక వెంకన్న, యర్రమల్ల రాములు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పును వ్యతిరేకిస్తూ గత నెల రోజులుగా దేశవ్యాపితంగా నిరసన కార్యక్రమాలు ఆందోళనలు జరుగుతున్నాయని తెలిపారు.ప్రజల మనోభావాలను అర్థం చేసుకొని రిజర్వేషన్ వర్గీకరణ చేయరదని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునః సమీక్షించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్, కో కన్వీనర్స్ వీర్లాల వేణు బలరాం,అనుములపూరి జానకి రాములు, పిట్టల భాగ్యమ్మ బొల్లెద్దు వినయ్, బోయిల అఖిల్, కట్ల సైదులు, కట్ల మురళి, జంగా కరుణాకర్, గాజుల నర్సయ్య, పంగ రెక్క సంజయ్, వల్లమల్ల ప్రకాష్, అనుములపూరి కృష్ణ, తుమ్మకొమ్మ విజయ్, అనుములపూరి భద్రాచలం పాల్గొన్నారు.

ఆర్.కృష్ణయ్య, ఎర్ర సత్యనారాయణ చిత్రపటాలకు పాలాభిషేకం



నవతెలంగాణ-క్లాక్‌టవర్

బీసీ కులగణన చేయాలని హైకోర్టు ఇచ్చిన తీర్పును హర్షిస్తూ , అందుకు కృషి చేసిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ చిత్రపటాలకు బుధవారం క్లాక్ టవర్ సెంటర్ పూలే విగ్రహం దగ్గర పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి ,జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్,యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మోనాస ప్రసన్నకుమార్, బెస్త సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు వెంకన్న యాదవ్, జిల్లా కార్యదర్శి వీరమల్ల నాగరాజు గౌడ్య, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన సతీష్ యాదవ్, భరత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

శివనేనిగూడెంకు ధర్మారెడ్డి కాలువ నీళ్లు రావడంతో రైతులు హర్షం



నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో గల ఒకటో వార్డు శివునిగూడెం చెరువుకు ధర్మారెడ్డి పల్లి కాలువ నీళ్లు రావడంతో రైతులు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఫ్లెక్సీకి బుధవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మల్లె బోయిన మల్లేశం యాదవ్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా శివనేనిగూడెం రైతులు సాగునీటి కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందని నేడు రైతుల కల సహకారం చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశంకు రైతుల పక్షాన కృతజ్ఞతలు ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో చెరువుకు ధర్మారెడ్డి కాల్వ ద్వారా నీళ్లు తెస్తానని వాగ్దానం చేసి ఇచ్చిన హామీని ఎమ్మెల్యే వీరేశం నెరవేర్చడం జరిగిందని ఈ కాలువను బంద్ చేయకుండా అన్ని గ్రామాల చెరువులను పూర్తిగా నింపేలా ఇరిగేషన్ అధికారులు ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రత్యేక శ్రద్ధ చూపాలని రైతుల కోరారు. ఈ కార్యక్రమంలో గుండాల యాదయ్య, కన్నబోయిన కృష్ణ, కన్నెబోయిన మల్లేష్, బొబ్బల రాజారెడ్డి, సైదుల్ రెడ్డి, కన్నబోయిన లింగయ్య, నూతి శ్రీహరి ,కన్నెబోయిన చిన్న కృష్ణ, రెమడాల సత్తయ్య, ఉపేందర్ రెడ్డి, రెమడాల సైదులు, మైల శంకర్, రుద్రవరం రవీందర్, రెమడాల నరసింహ, రుద్రవరం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

అంజనపురి కాలనీలో రోడ్ల నిర్మాణం చేపట్టండి



- కాలనీ మహిళలు

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని అంజనపురి కాలనీలో రోడ్లన్నీ బురద మయంగా ఉండి ఇబ్బందులు కల్గుతున్నాయని వెంటనే సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని కాలనీ మహిళలు విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం ఇచ్చిన తర్వాత వారు మాట్లాడారు. కాలనిలో 1,2,3,4 నెంబర్ విధుల్లో రోడ్ల నిర్మాణం కోసం గతంలో శాంక్షన్ అయి టెండర్లు కూడా వేయడం జరిగిందని కానీ ఎన్నికల కోడ్‌తో పనులు నిలిపివేశారని పేర్కొన్నారు. ఈ బురద రోడ్లలో నడవడం చాలా కష్టంగా ఉన్నదని కాలనీలో సీసీ రోడ్లు డ్రైనేజీ వెంటనే నిర్మించాలని పేర్కొన్నారు. వార్డ్‌లో కుక్కల బెడద ఎక్కువగా ఉన్నందున చిన్నపిల్లలు మహిళల వెంట కుక్కలు పడుతున్నాయని వాటిని కూడా పట్టుకు వెళ్లాలని కోరారు. ప్లాట్లలో బురద నీరు చేరి దోమలు, పాములు ఇండ్లలోకి వస్తున్నాయని వీటివల్ల ప్రమాదాలు పొంచి ఉన్నాయని తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గతంలో వేసిన టెండర్లు రద్దు అయ్యాయని తిరిగి మళ్లీ కొత్తగా టెండర్లు వేయిస్తామని వారితో పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో కాలనీ మహిళలు చెరుకు ఏకలక్ష్మి, ప్రేమ కుమారి, జ్యోతి, సంతోషి, అర్చన, అమల, సత్యవతి, అరుణ తదితరులు ఉన్నారు.

వార్డు సమస్యలపై మంత్రి కోమటిరెడ్డికి వినతి

- పరిష్కారానికి హామీ ఇచ్చిన మంత్రి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

పట్టణంలోని స్థానిక 18వ వార్డులో నెలకొన్న పలు సమస్యలపై బుధ వారం పిఎసిఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు ఆధ్వర్యంలో రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని హైదరాబాదు లో వారి నివాసంలో వార్డు సభ్యులతో కలిశారు. ఈ సందర్భంగా నాగరత్నం రాజు మాట్లాడుతూ 18 వ వార్డు, అలివేలుమంగాపురం కాలనీలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు మొదలగు సమస్యలను మంత్రి కోమటి వెంక రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామని, అందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సానుకూలంగా స్పందించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లను పూర్తిచేసి వార్డును పూర్తిదశలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అలివేలుమంగాపురం కాలనీ ప్రెసిడెంట్ దండా వెంకటరామిరెడ్డి, జనరల్ సెక్రెటరీ చనగోని ముత్తయ్య గౌడ్, వైస్ ప్రెసిడెంట్ గుండవనేని కిషన్ రావు, రేణుక ఎల్లమ్మ గుడి మాజీ చైర్మన్ ప్రెసిడెంట్ వుగ్గె పులేందర్, నాగిళ్ల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

రజక సంఘం మండల అధ్యక్షునిగా శ్రీకాంత్



నవతెలంగాణ-బొమ్మలరామారం

మండల కేంద్రంలో బుధవారం రజక సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. మండలంలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన జూపల్లి శ్రీకాంత్ రజక సంఘ నూతన అధ్యక్షులుగా, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన తునికి మహేష్ ఉపాధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శి జూపల్లి భరత్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో కులవృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న రజక కుటుంబాలు అధ్వాన స్థితిలో ఉన్నాయని రజక కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే తెలంగాణ ప్రభుత్వం తక్షణమే రజక సంఘాలకు నిధులు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

వినాయకుని కృపతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి



నవతెలంగాణ-సూర్యాపేట

వినాయకుడి కృప ప్రజలందరిపై ఉండి ఆనందంగా ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక తొమ్మిదవ వార్డులో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. వినాయకుడి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. ఈనెల 16న జరిగే నిమజ్జ ఉత్సవానికి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ప్రశాంత వాతావరణంలో నిమజ్జనోత్సవాన్ని జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అనుములపురి నవీన్, రవి, సుధాకర్, పండు, సంపత్, సాయి, ప్రవీణ్, అజయ్, సైదులు, నాగరాజు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌ను కలిసిన వెంకటేష్ గౌడ్

నవతెలంగాణ-తుర్కపల్లి

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులుగా నియమితులైన ప్రస్తుత టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను హైదరాబాద్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ యువజన కాంగ్రెస్ నాయకుడు పిడుగు రమేష్‌లు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

సాగర్ నీటిని వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-చిలుకూరు

సాగర్ నీటిని వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని మండలంలోని17 గ్రామాల రైతులు కోరుతున్నారు. బుధవారం పలువురు రైతులు మాట్లాడుతూ సాగర్ ప్రాజెక్టు నిండడంతో నీటి విడుదల చేశారని, దీంతో రైతులు నార్లు పోసుకున్నారని తెలిపారు. ఇటీవల వచ్చిన వర్షాల వల్ల కాల్వలకు గండ్లుపడడంతో సాగర్ నీటి విడుదల నిలిపివేశారని తెలిపారు. దీంతో నాట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నపొలాలు, నాట్లు వేసిన పొలాలు నీళ్లు లేక వాడుబడుతున్నాయన్నారు. వెంటనే సాగర్‌నీటిని విడుదలచేసి ఆదుకోవాలని రైతులు కోరారు.

పసల మరియదాసు మృతి

నకిరేకల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నకిరేకల్ అధ్యక్షులు పసల మరియదాస్ బుధవారం మధ్యాహ్నం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో రిటైర్డ్ ఉద్యోగులు కందాల పాపిరెడ్డి,పోతుల మల్లయ్య, వంటల రామలింగం, కనుకుల బాయమ్మ, పోతుల రా%శీ%చంద్రయ్య, పూజర్ల ఉత్తరమ్మ, కందుల సోమయ్య, బాదిని లింగయ్య, బిక్షం రెడ్డి, సత్తి రెడ్డి, శివకోటి ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ నిరసన

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపి అదనపు కలెక్టర్ పూర్ణచందర్ కు వినతి పత్రం అందజేశారు. ఢిల్లీలో రామ్ లీలా మైదానం వద్ద ఎంపీ చంద్రశేఖర్ ఆజాద్, కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్, బీఎస్పీ చీఫ్ మాయావతి లు వర్గీకరణ, క్రిమిలేయర్ కు వ్యతిరేకంగా బహిరంగ సభ నిర్వహిస్తున్న సందర్భంగా మద్దతుగా ర్యాలీ చేపట్టి, నిరసనలు తెలిపి కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి , జిల్లా అధ్యక్షులు చింతపల్లి బాలకృష్ణ, తాళ్లపల్లి సురేష్, గండమల్ల జానయ్య నాగటి జోసెఫ్, ఏకుల సురేష్, నాగిల్ల మారయ్య, చిలగమల్ల యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

బస్ డిపో సాధన కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మండల కేంద్రంలో బస్సు డిపో ఏర్పాటు చేయాలని కోరుతూ బస్సు డిపో సాధన కమిటీ ఆధ్వర్యంలో బుధవారం బస్టాండు నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు సుమారు 300 బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బస్ డిపో సాధన కమిటీ కన్వీనర్ కడెం లింగయ్య, ఎస్. కె పాషా, వేల్పుల లింగయ్య, నలుగురి రమేష్, పయ్యముల వీరయ్య, తోపుడుబండ్ల యూనియన్ అధ్యక్షులు ప్రకాష్, చిలకల రమేష్, గంట లక్ష్మణ్, కందుకూరి కొండయ్య, పోరెళ్ల లక్ష్మయ్య, నాగేషు, చిలుకల లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా రహదారులు..



- ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు, విద్యార్థులు
- మరమ్మతులు చేయలేకపోతున్న ఆర్అండ్ బీ అధికారులు
- అధికారులు మొద్దు నిద్ర వీడాలని స్థానికుల ఆగ్రహం

నవతెలంగాణ- చివ్వెంల

మండలంలోని ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. కుడకుడ- దంతాలపల్లి.... దురాజ్ పల్లి- నేరేడుచర్ల వెళ్లే ఆర్ అండ్ బి రోడ్లు పలు చోట్ల దెబ్బతిని ప్రమాదకరంగా మారాయి. అడుగడుగునా గుంతలతో అధ్వానంగా ఉంది. ఈ రోడ్లకు కనీసం తాత్కాలిక మరమ్మతులు చేయకపోవడంతో ఈ రహదారిపై ప్రయాణించే వాహనదారుల అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి.

సూర్యాపేట - దంతాలపల్లి - వరంగల్ వెళ్లే ఈ రోడ్డు దాదాపు రెండు కిలోమీటరు మేర నడిరోడ్డుపై పెద్ద పెద్ద గుంటలతో అస్తవ్యస్తంగా ఉంది. కొద్దిపాటి వర్షం కురిస్తే చాలు వర్షపు నీరంతా రోడ్డు పైనున్న గుంతల్లో నిలబడి ఈ రోడ్డు మరింత ప్రమాదకరంగా ఉంటుంది. ఈ రహదారి గుండా నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు చేస్తుంటాయి. ముఖ్యంగా వరంగల్, కరీంనగర్, వేములవాడ, మహబూబాబాద్, తొర్రూర్ ఇతర ప్రాంతాలకు వందల మంది రాకపోకలు సాగిస్తుంటాయి. కుడకుడ జిల్లా కేంద్రమైన సూర్యాపేటలో భాగమై ఉన్నందున వాహనాల రద్దీ విపరీతంగా ఉంటుంది. విద్యార్థులు పాఠశాలలకు, కళాశాలకు వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎదురుగా వాహనాలు వస్తే పక్కకు ఆగి వెళ్లాల్సి వస్తుందని స్థానికులు వాపోతున్నారు. రాత్రి వేళలో ప్రమాదకరంగా ఉన్న గుంతలల్లో కనిపించక పోవడంతో దాంట్లో పడి ప్రమాదానికి గురువుతున్నారు. 5 జిల్లాలకు వెళ్లే రహదారిపై ప్రమాదకరంగా గుంతలు ఉంటే అధికారులు మొద్దు నిద్రను విడడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుంతల్లల్లో పడి కాళ్ళు, చేతులు, నడుములు విరిగిపోయిన సంఘటనలు కోకొల్లలు. అయినా అధికారులు పట్టింపు లేకుండా వ్యవరిస్తున్నారని ప్రయాణికులు వాపోతున్నారు.

దురాజ్ పల్లి - నేరేడుచర్ల రహదారిపై రోడ్డు అధ్వానం

దురాజ్‌పల్లిలో ప్రధానంగా ఒకే చోట గురుకుల పాఠశాల, డిగ్రీ ఇంటర్ కళాశాల, కస్తూర్బా గాంధీ పాఠశాలలు ఉన్నాయి. ఇవి ప్రధాన రహదారిపై ఉండడంతో ఈ రోడ్డుపై నిత్యం వందలాది వాహనాలు తిరుగుతుంటాయి. దీంతో సెంటర్ నుంచి జానారెడ్డి నగర్ వెళ్లే ఈ రోడ్డు దాదాపు అర కిలోమీటరు మేర నడిరోడ్డుపై పెద్ద పెద్ద గుంటలతో అస్తవ్యస్తంగా ఉంది. కొద్దిపాటి వర్షం కురిస్తే చాలు వర్షపు నీరంతా రోడ్డుపై నిల్వ ఉండి ప్రమాదకరంగా మారాయి. గత నాలుగేళ్లుగా ఈ రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు కూడా చేయక పోవడంతో పాదచారులు సైతం పడరాని కష్టాలు పడుతున్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో రోడ్లకు తాత్కాలిక మరమ్మతులకు సైతం నిధులు విడుదల చేసినా నాసిరకమైన పనులు చేసి డబ్బులు దండుకున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి కనీసం ప్రధాన రహదారులకైనా మరమ్మతులు చేసి వాహనదారుల ప్రయాణ కష్టాలు తీర్చాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

రోడ్ల మరమ్మతులు చేపిస్తాం: యుగేందర్ ఆర్ అండ్ బి ఏఈఈఈ

చివ్వెంల

సూర్యాపేట - దంతాలపల్లి... దురాజ్పల్లి - నేరేడుచర్ల రోడ్డులో పడిన గుంతల దుస్థితి తన దష్టిలో ఉంది. వాహనదారుల అవస్థలను దష్టిలో ఉంచుకొని రోడ్ల దుస్థితిని పై అధికారుల దష్టికి తీసుకెళ్లాం. దెబ్బతిన్న రోడ్ల నిర్మాణాలు, మరమ్మత్తులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.

సమతుల్య ఆహారంతో వ్యాధి నిరోధక శక్తి

నవతెలంగాణ-చండూరు



సమతుల్య ఆహారంతో మెదడు చురుకుగా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అంగన్వాడీ సూపర్‌వైజర్ యాదమ్మ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పుల్లెంల గ్రామంలో పోషకాహారం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉండడానికి గ్రామంలో దొరికే ఆకు కూరగాయలలో పోషకాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలోపంచాయతీ సెక్రెటరీ ప్రభు వర్ధన్ ,ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ధనమ్మ, అంగన్వాడీ టీచర్స్ పాల్వాయి ధనలక్ష్మి, గండు ధనలక్ష్మి, లక్ష్మి, పల్లె దవాఖాన డాక్టర్ గాయత్రి,ఏఎన్ఎం,మంజుల, ఆశా కార్యకర్త మరియమ్మ, అంగన్వాడి ఆయా పాలకూరి నాగమణి పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-చండూరు

ఇటీవల ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుడు పులిపాటి అంజయ్య కుటుంబానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.గంగిడి మనోహర్ రెడ్డి సహకారంతో బుధవారం ఆయన అనుచరులు రూ.10వేలఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్,ఓబిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం, సింగిల్ విండో డైరెక్టర్ బోడా ఆంజనేయులు, సీనియర్ నాయకులు సముద్రాల వెంకన్న, రాష్ట్ర నాయకులు భూతరాజు శ్రీహరి, తీరందాసు శ్రీను, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి సామా వెంకటరెడ్డి, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి సిరిసన వాడ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

నవతెలంగాణ-పెద్దవూర

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందిస్తున్నారని ఎంపీడీఓ ఉమాదేవి అన్నారు. బుధవారం మండలంలోని పోతునూరు గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదిలో విద్యార్థులకు అందుచున్న విద్య ప్రమాణాలను విద్యార్థుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలు, హాజరు రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్లు సెలవుల రిజిస్టర్లు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.విద్యార్థులతో కలివిడిగా మాట్లాడి అనేక విషయాలపై ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ఈ కార్యక్రమంలో వెంకట్రామ్ నాయక్, ఏపీఓ వెంకటేశ్వర్లు, కార్యదర్శి లక్ష్మి, రామ్మూర్తి, మెహజాబి, లావణ్య అంజుమ్, ధర్మారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్లయ్య, మదనజీ పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సల్టెంట్స్ డాక్టర్ అనూష ,డేవిడ్ లు సందర్శించి ఇమ్యునైజేషన్ సెషన్ ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డి ఐ ఓ డాక్టర్ ఎస్ పద్మ మాట్లాడుతూ 14 రకాల వ్యాధుల నుండి రక్షణ పొందడానికి వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరుగుతుందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు సీజనల్ వ్యాధుల నుంచి జాగ్రత్తలు తీసుకోవాలని దోమల బారిన పడకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ ఓ పి కృష్ణ , విసీసీఎం ఉదయ్ రాజు పీహెచ్సీ డాక్టర్ ఈ వెంకటేశం, సి హెచ్ ఓ నర్సింగరావు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

గురుకుల విద్యాసంస్థల్లో సమయపాలన మార్చాలి

- అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలు
- కొరవడిన ఆర్సిఓల పర్యవేక్షణ
- సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

గురుకుల విద్యాసంస్థల్లో సమయపాలన మార్చాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, కంభటి శంకర్ డిమాండ్ చేశారు. బీసీ గురుకులాల ఆర్సిఓ కార్యాలయంలో ఆర్సిఓ ను కలసి సమస్యలపై వినతి పత్రాలు ఇవ్వడానికి వచ్చిన ఎస్ఎఫ్ఐ నాయకులకు చేదు అనుభవం ఎదురయింది. ఆర్సిఓ ఛాంబర్‌కు తాళం వేసి ఉండడంతో తాళం వేసి ఉన్న చాంబర్‌కే వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 2 నుండి 6వ తేదీ వరకు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా చేపట్టిన ఎస్ఎఫ్ఐ మోటార్ సైకిల్ యాత్రలో గురుకులాలలో అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని పేర్కొన్నారు. ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలలు, 80 శాతం విద్యాసంస్థలు అరకొర సౌకర్యాలు ఉన్న అద్దె భవనాల లోనే నడుస్తున్నాయనీ,ఏ ఒక్క గురుకులంలో కూడా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కావాల్సిన కనీస సౌకర్యాలు మరుగుదొడ్లు, స్నానాల గదులు, తాగునీటి వసతి సౌకర్యం అందుబాటులో లేవని అన్నారు. ఒక్కొక్క గురుకుల విద్యాసంస్థలలో సుమారు 450 నుంచి 600 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు కావలసిన సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన చెందారు. రాష్ట్ర ప్రభుత్వం, గురుకులాల కార్యదర్శులు తమ ఇష్టానుసారంగా పాఠశాలల సమయపాలన మారుస్తూ ఉదయం 7 గంటలకే తరగతి గదిలో విద్యార్థి ఉండాలంటూ హుకుం జారీ చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. పాఠశాలలకు వచ్చే ఉపాధ్యాయులు కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారని కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, గురుకులాల కార్యదర్శులు తక్షణమే స్పందించి గురుకుల పాఠశాలల బడి వేళలో సమయపాలనలో మార్పులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. గతంలో ఏ విధంగా అయితే ఉందో తిరిగి అదే సమయాన్ని కొనసాగించాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. పంతాలు, పట్టింపులకు పోయి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. గురుకులాలపై ఆర్సిఓల పర్యవేక్షణ కొరబడిందని ఆరోపించారు. బీసీ గురుకులానికి రెగ్యులర్ ఆర్సిఓ నియమించాలని డిమాండ్ చేశారు. సాంఘిక సంక్షేమ గురుకుల ఆర్ సిఓ ఎప్పుడొచ్చి పోతారో ఎవరికి తెలియదని, స్థానికంగా ఉండకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఆర్సీఓలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సన్నీ, నవదీప్, విగ్నేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకు గురైన భూమిని పరిశీలించిన అధికారులు

- నవతెలంగాణ వరుస కథనాలతో స్పందించిన ప్రభుత్వం

నవతెలంగాణ-మోటకొండూర్



మండలానికి చెందిన సికిందర్ నగర్ గ్రామ పంచాయతీకి సంబంధించిన గ్రామకంఠం భూమిని అక్రమంగా కొందరు అక్రమార్కులు సంబంధం లేని వ్యక్తుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించి కబ్జా చేశారంటూ గ్రామస్తులంతా ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడించారు. కబ్జా చేసిన అక్రమార్కులను, సహకరించిన అధికారులను చట్టపరంగా శిక్షించి గ్రామ పంచాయతీ కంఠం భూమిని రక్షించాలని మండల పోలీసు స్టేషన్ ఫిర్యాదు చేశారు. ఇట్టి విషయాన్ని నవతెలంగాణ పత్రికలో వరుస కథనాలతో ప్రచురించడంతో అధికారులు స్పందించి స్వయంగా నియోజక వర్గానికి సంబంధించిన శాసన సభ సభ్యులు బీర్ల ఐలయ్య మరియు పోలీస్ ఉన్నతాధికారులు, రెవెన్యూ అధికారులు మిగతా శాఖల అధికారులు గ్రామానికి వచ్చి కబ్జాకు గురైన భూమిని పరిశీలించారు. గ్రామస్తులను జరిగిన పొరపాటును గురించి అడిగి తెలుసుకున్నారు. సమస్య గురించి అధికారులను పరిశీలించి వెంటనే చర్యలు తీసుకునేలా ఆదేశించారు. అక్రమంగా గ్రామ కంఠం భూమిని కబ్జా చేసిన అక్రమార్కులను సహకరించిన అవినీతి అధికారులను గుర్తించి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. బీర్ల ఐలయ్య మాట్లాడుతూ అక్రమార్కులను వదిలే ప్రసక్తే లేదని కబ్జా చేస్తే ఎంతటి వారైనా ఊపేక్షించకుండ చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు బీర్ల ఐలయ్య తో పాటు రెవెన్యూ ఉన్నత అధికారులు, పోలీసు ఉన్నత అధికారులు, వివిధ శాఖల అధికారులు మరియు స్థానిక గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆర్ఎంపీలు, పీఎంపీలు పరిధి అతిక్రమిస్తే చర్యలు

- జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్

నవతెలంగాణ-త్రిపురారం



జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్ఎంపీలు,పీఎంపీలు వాళ్ళు చేస్తున్న విధులను అతిక్రమించినట్లయితే చట్టరీత్య చర్యలు తప్పవని జిల్లా వైద్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ల్యాబ్ లో ప్రతిరోజు ఎంతమందికి రక్త పరీక్షలు నిర్వహిస్తున్నారు. పాజిటివ్ ,నెగిటివ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న ఆర్ఎంపీలు,పీఎంపీలు రోగులకు ఇంజక్షన్స్ వేయడం, సెలైన్ బాటిల్స్ ఎక్కించడం, రక్త పరీక్షలు చేయడం లాంటివి చేస్తున్నారన్నారు. అలాంటివారు ఎక్కడైనా ఉన్నారని తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ,వారి షాప్ లను బంద్ చేయడమే కాకుండా క్రిమినల్ కేసులు కూడా పెట్టడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా నెల నుండి 140 డెంగు కేసులు మాత్రమే నమోదయ్యాయని తెలిపారు. ప్రజలను మభ్యపెట్టి భయభ్రాంతులకు గురిచేసి ప్రతి చిన్న జ్వరాన్ని డెంగ్యూ జ్వరంగా చూపిస్తున్నారన్నారు. జ్వరానికి సంబంధించిన అన్ని రకాల వైద్య సేవలు ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. .ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ గీతావాణి, త్రిపురారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రామావత్ శంకర్ నాయక్, సి హెచ్ ఓ మాతంగి వెంకటయ్య, సూపర్వైజర్ పుట్ల గోపాల్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ వెంకన్న, ఏఎన్ఎంలు నూర్జహాన్, లలితలతో, పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహా సభ జిల్లా అధ్యక్షునిగా చంద్రశేఖర్

నవతెలంగాణ- చండూరు



నల్గొండ జిల్లా ఆర్యవైశ్య మహా సభ అధ్యక్షుని ఎన్నికల్లో చండూరు పట్టణానికి చెందిన తేలుకుంట్ల చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల అధికారి ఇరుకుల్ల రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి, బలోపేతానికి తనవంతు కృషి చేస్తాని తెలిపారు. ఎన్నికకు సహకరించే వారికి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో దేవరకొండ మునిసిపల్ చైర్మన్ అలంపల్లి నర్సింహ పానగంటి మల్లయ్య ఇరుకుల్ల రామకృష్ణ, మాజీ జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, చండూరు, నాంపల్లి, మునుగోడు, గట్టుప్పల్, మర్రిగూడ మండల వైశ్య సభ్యులు తేలుకుంట్ల జానయ్య,సముద్రాల వెంకన్న, మంచుకొండ సంజయ్, కర్నాటి శ్రీనివాస్, సోమ నర్సింహ, గట్టు రాజశేఖర్, తాడి శెట్టి సంతోష్,సాగర్,తడకమల్ల శ్రీధర్, మిర్యాల శ్రీను,బిక్కుమాళ్ళ విశ్వనాధం, ఆనంద్,నాగరాజు, సురేష్,భూపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయులుకు నివాళులు

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం పోతునూరు గ్రామానికి చెందిన బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రేపాకుల ఆంజనేయులు మృతి చెందారు. బుధవారం ఏకే పౌండేషన్ చైర్మెన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ పోతునూరు వెళ్లి ఆంజనేయులు మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో ఇసురాజు సైదులు యాదవ్, మేకల నాగయ్య యాదవ్, సైదులు గౌడ్, మన్నెం కోటి, బిసి సంఘం నాయకులు, తదితరులు ఉన్నారు.

మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ బెడ్డుపల్లి లక్ష్మీ పూజలు

నవతెలంగాణ-క్లాక్ టవర్

పట్టణంలోని 40 వార్డు సావర్కర్ నగర్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద బుధవారం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గణనాథునికి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నరేందర్ యాదవ్, అనిత, శ్రీనివాస్, శివ, సాయి, దుబ్బ రూప, సంకు ధనలక్ష్మి, సుజాత సరస్వతి, కీర్తి ,భాగ్య, తదితరులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారులు శుభ్రతను పాటించాలి

- మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



వీధి వ్యాపారులు శుభ్రతను పాటించాలని మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. నేషనల్ అసోసియేషన్ ఆఫ్ స్ట్రీట్ ఫుడ్ వండర్స్ ఆఫ్ ఇండియా నాస్వి, నెస్లే సంస్థ వారు ఫుడ్ సేఫ్టీ డిపార్ట్మెంట్‌తో అనుసంధానమై నల్గొండ మున్సిపాలిటీ పరిధిలోని వీధి ఆహార వ్యాపారస్తులకు బుధవారం నల్గొండ మున్సిపాలిటీ కార్యాలయంలో ఆహార నాణ్యత ప్రమాణాలపై సుచి శుభ్రత, ఆహార వీధి వ్యాపారులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వీధి వ్యాపారులంతా పరిశుభ్రతను పాటించాలని కోరారు. వీధి వ్యాపారులంతా ఎస్ ఎస్ ఏ ఐ రిజిస్ట్రేషన్ ని తప్పనిసరిగా తెలిపారు. అనంతరం నల్గొండ జోనల్ ఫుడ్ కంట్రోలర్ వి జ్యోతిర్మయి, యాదాద్రి గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ధర్మేందర్ పాల, నల్గొండ జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పి. స్వాతి, మెప్మా పీడీ కరుణాకర్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్‌లతో కలిసి ఆహార ప్రమాణాలకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేసి 130 మంది ఆహార వీధి వ్యాపారస్తు లకు ఫుడ్ సేఫ్టీ సూపర్వైజర్ సర్టిఫికెట్ ను అందజేశారు

అన్ని దానాలకన్నా అన్నదానం మిన్న

- కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్

నవతెలంగాణ-సూర్యాపేట

అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో మిన్న అని 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు. గణేష్ నవరాత్రుల్లో భాగంగా బుధవారం స్థానిక 45వ వార్డు లోని శ్రీ వాసవి కాలనీలో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం వద్ద వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన దాతగా వ్యవహరించి భక్తుల అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ నెల 16న జరిగే గణేష్ నిమజ్జోత్సవాన్ని శాంతియుతంగా జరుపుకొని సూర్యాపేటలో 45 వార్డు ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను పెంపొందించుకొని నడుచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గజ్జి నాగేందర్, మిట్టపల్లి రమేష్, నగిరి సుదర్శన్, నల్లపాటి రమేష్, తేల్ల యాదగిరి, యమ సందీప్, యమ లక్ష్మీనారాయణ, శిరీష, శ్రీదేవి, జ్యోతి, కలకోట నరసయ్యరేవతి, దేవరశెట్టి సురేష్, గుమ్మడి వెళ్లి సత్యనారాయణ, గుండా శంకర్, అనురాధ,రాధిక తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట వీరుల స్ఫూర్తితో ఉద్యమాలు

- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్

నవతెలంగాణ-చింతలపాలెం

తెలంగాణ సాయుధ పోరాట వీరుల స్ఫూర్తితో పోరాటాలు కొనసాగించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 76వ వార్షికోత్సవాలను భారత కమ్యూనిస్టు పార్టీ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చింతలపాలెం (మల్లారెడ్డిగూడెం) గ్రామంలో ఆనాడు రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి ఎనిమిది మంది అమరులైనటువంటి వారిని స్మరించుకుంటూ ఏర్పాటుచేసిన అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి వార్షికోత్సవాల జాతాను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు సృజన పాల్గొని అమరవీరుల స్థూపానికి పూలమాలవేసి నివాళులర్పించారన్నారు. మల్లారెడ్డిగూడెంలో తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన వారిని స్మరించుకున్నారు. అనంతరం ఉస్తెల రాములమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తెల నారాయణరెడ్డి, ఎల్లావుల రాములు, బద్దం కృష్ణారెడ్డి, కొప్పోజు సూర్యనారాయణ, కంబాల శ్రీనివాస్, దేవరం మల్లీశ్వరి, గుండు వెంకటేశ్వర్లు, కొండకోటయ్య, ఎల్లావుల రమేష్, కోటమ్మ రామిరెడ్డి, జడ శ్రీనివాస్, చింతిరాల రవి, సారెడ్డి పాపిరెడ్డి, దొంగల అంకరాజు, వీరబాబు, జియాలుద్దీన్, శాగంరెడ్డి కోటిరెడ్డి, గోనె అంకయ్య, భీమ్శెట్టి పద్మ హైమావతి, సైదులు, సాయి, చిలక యేసు, రామారావు, వీరబాబు, నరసింహారావు, రాకేష్‌పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు గొంగిడి మహేందర్‌రెడ్డి పరామర్శ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని గుండ్లగూడెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబ సభ్యులను ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పరామర్శించారు. వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇటీవల అకాల మరణం చెందిన చెక్కిల పరశురాములు గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పారు. కొద్ది రోజులుగా అనారోగ్య గురైనటువంటి బింగి నరేష్‌ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గుండ్లగూడెం పాల సంఘం చైర్మన్ మైదం రంగయ్య, మాజీ సర్పంచి ఎస్ రెడ్డి మహేందర్ రెడ్డి, టిఆర్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయుడు మృతి

నవతెలంగాణ-ఆలేరు

మండలంలోని శారాజిపేట గ్రామంలో బుధవారం విశ్రాంత ఉపాధ్యాయుడు పెండ్యాల శ్రీహరి అనారోగ్యంతో మృతి చెందగా, (తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్) యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ పక్షాన బొమ్మ కంటి బాలరాజు ,కడారు రమేష్ బాబు మృత దేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం జాలేశ్వర్, ఎల్ అరుణమ్మ బుగ్గయ్య, పోతుగంటి రాజయ్య, శంకర్ రెడ్డి ,భాస్కర్ రెడ్డి ,యాదగిరి , గోపాల కృష్ణ , అయిలి సత్తయ్య, రామచంద్రయ్య, కె.సత్తయ్య, అలిముద్దీన్, దూడల చంద్రమౌళి ,గాజుల రామచంద్రయ్య ఉన్నారు.

అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-క్లాక్‌టవర్

నల్గొండ పట్టణ కేంద్రంలో బుధవారం ఎన్జీవోస్ శ్రీనగర్ కాలనీ 19వ వార్డులో గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి స్థానిక కౌన్సిలర్ గోగుల రాములమ్మ కమిటీ సభ్యులు హాజరై గణనాథునికి పూజలు చేసి తధానంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచలింగం, జానకి ప్రసాద్, ప్రసాద్, వెంగలంబ, మెగారెడ్డి, శివ, శ్రీను, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని కొలనుపాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చాడ రాజు బుధవారం దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఆకుల వేణుగోపాల్, పిటి జోసెఫ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వేగంగా కుంకుడు చెట్టు తండా లిఫ్ట్ పనులు

- డిస్ట్రిబ్యూటరీ -08,09,కాలువలో కంప చెట్లను తొలగిస్తున్న అధికారులు
- నెరవేరనున్న రైతుల ఆశలు
- త్వరలో నీటి విడుదలకు ఏర్పాట్లు

నవతెలంగాణ-పెద్దవూర

రూ 2.47కోట్లు వెచ్చించి ఏర్పాటు చేసిన కుంకుడు చెట్టు లిఫ్ట్ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఏఎమ్ఆర్‌పి లోలేవల్ వరద కాలువ 8,9 డిస్ట్రిబ్యూటరీ కాలువ ద్వారా కుంకుడు చెట్టు లిఫ్టు ఏర్పాటు చేశారు.దీని పరిధిలో పెద్దవూర మండలంలోని కుంకుడు చెట్టు తండా, చలకుర్తి, బెట్టెల తండా నేరటోనిగూడెం, పూలగూడెం, తిరుమలగిరి సాగర్ మండలంలోని గాత్ తండా, తూటిపేట తండా, రంగుళ్ల తండా, పాశంవారి గూడెం, పెద్దభాయ్ తండా, శ్రీరామ్‌పల్లి ఎల్లాపురం, గరికనేటు తండా తిరుమలగిరి వరకు సుమారు10 వేల ఎకరాల కు సాగునీరుఅందుతుంది .

డిస్ట్రిబ్యూటరీ కాలువ నిడిది

ఏఎంఆర్‌పి వరద కాలువ డిస్ట్రిబ్యూటరీ కాలువ నిడిది 32 కిలోమీటర్లు దీని ఆయకట్టు 29 వేల ఎకరాలు ఉండగా ప్రస్తుతం పర్వేదుల వరకు 19వేల ఎకరాలకు మాత్రమే సాగు నీరు అందుతున్నది. వరద కాలువకు మూడు మోటర్లలో ఒకమోటర్ నుంచి 130 టిఎంసీలు గేట్ వాల్ పద్దతిలో కుంకుడుచెట్టు లిఫ్టుకు టెక్నీకల్ పర్మిషన్‌తో గత ప్రభుత్వం పూర్తి చేసింది. కాని డిస్ట్రిబ్యూటరీ 08-09 కాలువ కంపచెట్లు, బండ రాళ్లు తొలగించలేదు. అయితే ఏఎంఆర్పీ వరద కాలువ సమీపంలో 8,9 డిస్ట్రిబ్యూటరీ దగ్గర వరద కాలువ నీటిని ఎత్తి పోసేవిధంగా సంపు ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి వరద కాలువ పంపుహౌస్



వరకు పైపు లైన్లు వేసి పైపులైన్ కు వరదకాలువలో ఉన్న మూడు మోటర్ల లో ఒకదానికి గేట్వాల్ పద్ధతిలో కనెక్షన్ ఇచ్చి నప్పుడే నీళ్లు సంపు ద్వారా కాలువలోకి వెళ్తాయి కానీ కానీ ఆ పనులుగత ప్రభుత్వం పూర్తి చేయకపోవడం తో పనులు నిల్చిపోయాయి.

ఎమ్మెల్యే జయవీర్ చొరవతో పనులు వేగవంతం

నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్ చొరవతో సంపునిర్మాణపనులు పూర్తయ్యాయి. గత 10 రోజుల నుంచి 08,09,డిస్ట్రిబ్యూటరీ కాలువలో కంపెచెట్ల తొలగింపు పనులు వేగవంతం అయ్యాయి. మరో మూడు, నాలుగు రోజుల్లో మెయిన్ కాలువ కంప చెట్లు తొలగింపు పనులు పూర్తి చేయనున్నారు. ఆతరువాత సబ్ డిస్ట్రిబ్యూటరీ కాలువ పనులు ప్రారంభం కానున్నాయి. ఈ నెల చివరికి పనులు పూర్తి చేసి వచ్చే నెలలో కాలువలకు నీటివిడుదల చేయనున్నట్లు సమాచారం. ఎమ్మెల్యే ఆదేశాల ప్రకారం అధికారులు కంపచెట్ల తొలగింపు ప్రక్రియ వేగవంతం చేస్తున్నారు.కాలువలో మొత్తం కంపచెట్లు బండరాళ్లు పూడిక తొలగించి ప్రస్తుతం లెవలింగ్ చేస్తున్నారు.దాంతోపాటు 8,9 కుంకుడు చెట్టు తండా వెళ్లే పిల్ల కాలువకు మరమ్మతులు చేయాలసి వుంది.వీటన్నిటికీ 2 కోట్ల 42 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని ఇరిగేషన్ అధికారులు ఎస్టిమేషన్ వేసి గత ప్రభుత్వం ఫండ్స్ రిలీజ్ చేసింది.ఇప్పుడు కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక మిగిలి వున్న పనులు పూర్తి చేస్తున్నారు.

గత ప్రభుత్వం రైతులను మోసం చేసింది.

రైతు దండు బిక్షం-బోనూతల

2018 ఉప ఎన్నికల్లో అప్పటి జిల్లామంత్రి కుంకుడు చెట్టు లిఫ్టు పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అప్పట్లో కొద్దిరోజులు నామ మాత్రంగా పనులు చేపట్టి నిలిపివేశారు. కాలువ లిఫ్టు పూర్తి అయితే 10 వేల ఎకరాలకు పైగా సాగునీరు అందేది.ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజలు గుర్తుకు వచ్చి హామీలు గుప్పించారు. ఇప్పుడు ఎంఎల్ ఏ చొరవతో పనులు వేగవంతం అవుతున్నాయి.

కాలువ లెవలింగ్ పనులు, కంప చెట్ల తొలగింపు పనులు నడుస్తున్నాయి

కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి-బోనూతల

ఏఎం ఆర్‌పి 8,9 డిస్ట్రిబ్యూటరీ కాలువ కంప చెట్లు,బండ రాళ్లు తొలగించారు. సబ్ డిస్ట్రిబ్యూటరీకాలువల లేవలింగ్, కంప చెట్లు తొలగింపు, బండ రాళ్లు తీసే పనులు త్వరలో పూర్తి కానున్నాయి. వచ్చే నెలలో నీళ్లు విడుదల చేసే అవకాశం వుంది. నీటి విడుదల చెస్తే కుంకుండు చెట్టు లిఫ్ట్ వెంట రైతుల కలలు సాకారం కానున్నాయి.తో నిండి పోయింది 2.42 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు.కానీ గత ప్రభుత్వం అభివృద్ధిని మరచిపోయింది.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-మర్రిగూడ



మునుగోడుఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహ కారంతో వచ్చిని సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలంలోని ఆయా గ్రామాలలో బాధితులకు అం దజేశారు. మండ లంలోని సరంపేట గ్రామానికి చెందిన డి.యాదమ్మ-50500,డి.రాములు18000,ఆర్.రమేష్-36000,శివన్న గూడ గ్రామానికి చెందిన పి.యాదయ్య-14500,వి.యాదమ్మ-19500,ఓ.వెంకటమ్మ-21000,దామెర బీమనపల్లి గ్రామానికి చెందిన.సి.శిరీష 38000,జి.లక్ష్మమ్మ-43500,కమ్మగూడ గ్రామానికి చెందిన జి.ప్రియదర్శిని-23500 లకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మేతరి యాదయ్య,బీమనపల్లి మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,మలిగిరెడ్డి గోపాల్ రెడ్డి,మునగాల జగాల్ రెడ్డి,జిల్లా శంకర్ మలిగిరెడ్డి వెంకటరెడ్డి,గోడ్డేటి నరసింహ,జిల్లా నాగేష్,చిరగోని హరినాథ్,చెక్క సురేష్,ఎలుగపల్లి లింగయ్య,మెండు లింగయ్య,మొరిగే నరసింహ,,తదితరులు పాల్గొన్నారు.



అవంతిపురం గణనాథుడికి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మిర్యాలగూడ రురల్

మండలంలోని అవంతిపురం కొండపై కొలువు దీరిన శ్రీ శ్రీదేవి, భూదేవి సమేత..శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గల వరసిద్ధి వినాయకుని ఆలయంలో గణనాధుని నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం బొప్పన రామకోటేశ్వరరావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఐదవ రోజు జరిగిన పూజా కార్యక్రమం అనంతరం బొప్పన రత్నగిరి రావు ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల సత్యనారాయణ చౌదరి, చిమట మదర్, పద్మ, కమిటీ సభ్యులు సుధీర్ బాబు,రవి, లక్ష్మణ్, వీరయ్య, భరత్, గోపి, సైదులు, అభిలాష్, కిషోర్, పద్మ, సైదులు, సాయి, గ్రామ పెద్దలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఐలమ్మ పేరు పెట్టడం పట్ల హర్షం

నవతెలంగాణ-చిట్యాల

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి ఐలమ్మ పేరును కోఠీ మహిళా యూని వర్సిటీకి రవీ ంద్రభారతిలో జరిగిన ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించడం పట్ల ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా మహిళా కమిషన్ సభ్యురాలిగా చాకలి ఐలమ్మ మనవరాలు శ్వేతను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

ఈదులగూడ అంగన్వాడీలో పోషణమాసం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ అర్బన్ ఐసీడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో పోషణమాసంలో భాగంగా సీడీపీఓ ఆర్.మమత ఆధ్వర్యంలో ఇస్లాంపురం సెక్టార్ పరిధిలోని ఈదులగూడెం అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా బుధవారం షెడ్యూల్ ప్రకారం పిల్లలకు కథల పుస్తకాలను ఇచ్చి, కథల పుస్తకాలలోని చిత్రాల సహాయంతో కథ చదవడం, అక్షరాలను గుర్తించడం, శబ్దాలను అనుసరణ, పునరావృతం అయ్యే పదాల గుర్తింపు, కథల ఆధారంగా పిల్లలతో కథ చర్చించడం, వాటిపై సంబాషించారు. కథల పుస్తకం పట్టుకునే విధానం చూపించారు. అదేవిదంగా గర్భిణీ బాలింతలకు అవగాహన కలిగించి, పౌష్టికాహార ప్రాముఖ్యతను వివరిస్తూ, వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయలు, అంగన్వాడీ కేంద్రాలలో లభించే పౌష్టికాహార పదార్థాలను గురించి వివరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి, చల్లా వెంకన్న లయన్స్ క్లబ్ సభ్యులు



బిఎమ్.నాయుడు,సూపర్వైజర్ నజీమా బేగం అంగన్వాడీ టీచర్ బొందు పార్వతి, కె.రామానుజమ్మ, ఎం.లలితమ్మ,జి.రజిత, హెల్పర్లు జి.లక్ష్మి, వి.లక్ష్మిక్, వి.పార్వతమ్మ లబ్ధిదారులు పాల్గొన్నారు.



శౌర్య యాత్ర విజయవంతం చేయండి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సెప్టెంబర్ 3 నుండి 17 వరకు జరిగే శౌర్య యాత్ర విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, ప్రజానాట్య మండల జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్ కోరారు శౌర్య యాత్ర కరపత్రిక బుధవారం నార్కట్ పల్లి బస్టాండ్ సెంటర్లో ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని పురస్కరించుకొని ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొని అమరులైన అమరవీరులను స్మరించుకుంటూ ఆ పోరాట వరసత్వాన్ని కొనసాగిస్తూ వీర తెలంగాణ అమరులను ఉద్యమ పల్లెల్ని,యోధుల సమాధుల్ని సందర్శించుకుంటూ ప్రజానాట్యమండలి కళాకారులతో ఆటపాటలతో వారి ఆశయాల్ని నెమరేసుకుని, రేపటి దిశగా నడిచేందుకు శౌర్య యాత్ర సిద్ధమైందని అన్నారు. ఈ యాత్ర సెప్టెంబర్ 13న నార్కట్ పల్లి బస్టాండ్ వద్దకు చేరుతుందని అన్నారు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి,మండల కమిటీ సభ్యులు చింతపల్లి బయన్న,దండు రవి, కొప్పు శ్రవణ్, అశోక్, నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు



రూ.20 వేల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

చిన్నారి హిరణ్య శ్రీ ట్రీట్మెంట్ కోసం బుధవారం స్థానిక ఎస్సై క్రాంతికుమార్ చేతుల మీదగా రూ. 20,000 ఆపద్బాంధవ్ ఫౌండేషన్ అధ్యక్షులు పంజాల శశి కుమార్ ఆధ్వర్యంలో చిన్నారి కుటుంబ సభ్యులకు అందజేశారు. నకిరేకల్ మండలం పాలెం గ్రామానికి చెందిన కల్లెపల్లి దశరథ రాములు కూతురు హిరణ్య శ్రీ కి కిడ్నీ వద్ద గడ్డతో కావడంతో మెరుగైన వైద్య చికిత్స కోసం హైదరాబాద్ లోని కిమ్స్ హాస్పిటల్ కి వెళ్లారు. అక్కడి వైద్య నిపుణులు చిన్నారి ప్రాణాపాయ స్థితిలో ఉందని నిర్ధారించి అత్యవసరంగా చిన్నారికి ఆపరేషన్ చేయాలని, పాప ప్రాణానికే ప్రమాదమని తెలిపారు . ఈ విషయం తెలుసుకున్న ఆపద్బాంధవ్ ఫౌండేషన్ అధ్యక్షులు పంజాల శశి కుమార్ వెంటనే స్పందించి ఫౌండేషన్ సభ్యుల సహకారంతో ఆర్థిక సహాయం అందజేశారు.